తెలంగాణ రాష్ట్ర విద్యామండలి

ఇంటర్మీడియట్

**ద్వితీయ సంవత్సరం**

# అర్థశాస్త్రం



## ప్రాథమిక అభ్యసన దీపిక

(Basic Learning Material)

విద్యా సంవత్సరం: 2021-2022

తెలంగాణ రాష్ట్ర విద్యామండలి
ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం

# అర్థశాస్త్రం

## రెండవ సంవత్సరం

(తెలుగు మీడియం)

## ప్రాథమిక అభ్యసన దీపిక
## (BASIC LEARNING MATERIAL)

విద్యా సంవత్సరం
**2021-2022**

## Coordinating Committee

**Sri Syed Omer Jaleel,** IAS
Commissioner, Intermediate Education &
Secretary, Telangana State Board of Intermediate Education
Hyderabad

**Dr. Md. Abdul Khaliq**
Controller of Examinations
Telangana State Board of Intermediate Education

## Educational Research and Training Wing

**Ramana Rao Vudithyala**
Reader

**Mahendar Kumar Taduri**
Assistant Professor

**Vasundhara Devi Kanjarla**
Assistant Professor

## Learning Material Contributors

**Smt. T. Sudha Rani**
M.A., M.Ed., M.Phil.
Principal
Government Junior College, Amrabad
Amrabad. Nagarkarnool district.

**Sri J. Balaiah**
M.A(Eco)., M.Phil., M.A(Eng), B.Ed., A.P.SET
Junior Lecturer in Economics
Government Junior College, Medchal,
Medchal –Malkajgiri district.

**Dr. G. Srinivas**
M.A., M.Phil., Ph.D.
Junior Lecturer in Economics
GLR New Model Junior College
Uppal, Medchal district.

**Dr. S. Karimulla**
M.A., M.Phil., Ph.D.
Junior Lecturer in Economics
Government Junior College
Sitaphalmandi, Secunderabad, Hyderabad.

# ప్రవేశిక

సమస్త ప్రపంచాన్ని అతలాకుతలం చేస్తూ ఉన్న కరోనా మహమ్మారి మన జీవితంలోని ప్రతి రంగాన్ని ప్రభావితం చేసింది. విద్యారంగం కూడా దానికి అతీతమేమీ కాదు. భౌతికంగా తరగతులను పూర్తిగా నిర్వహించడానికి వీలుకాని పరిస్థితుల్లో, తెలంగాణా ప్రభుత్వ ఇంటర్మీడియట్ విద్యాశాఖ దూరదర్శన్ పాఠాల ద్వారా విద్యను మారుమూల ప్రాంతాలకు సైతం అందించింది. కరోనా మహమ్మారి వల్ల తలెత్తిన ఈ సంక్షోభ పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యాశాఖ బోధనకూ మరియు పరీక్షలకూ కేవలం 70% సిలబస్ ను మాత్రమే పరిగణనలోకి తీసుకోవడం ద్వారా విద్యార్థులపై పాఠ్యప్రణాళికా భారాన్ని తగ్గించింది. విద్యార్థుల సౌకర్యార్థం వార్షిక పరీక్షల ప్రశ్నాపత్రాలలో గణనీయంగా ఛాయిస్‌ను పెంచింది.

విద్యార్థులు పరీక్షల భయాన్ని, ఒత్తిడిని తట్టుకుని ఇంత తక్కువ సమయంలో వార్షిక పరీక్షలను విజయవంతంగా ఎదుర్కోవడానికి తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా శాఖ "ప్రాథమిక అభ్యసన దీపిక" (Basic Learning Material) ను రూపొందించింది. ఇది విద్యార్థులు పరీక్షలను ధైర్యంగా ఎదుర్కొనే ఒక కరదీపికగా పనిచేస్తుంది. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే ఈ అభ్యసన దీపిక సమగ్రమైనది కాదు. అదెంత మాత్రమూ పాఠ్య పుస్తకానికి ప్రత్యామ్నాయం కాదు. నిజం చెప్పాలంటే ఇది విద్యార్థులు తమ వార్షిక పరీక్షలలో రాయాల్సిన సమాధానాలలోని అత్యావశ్యకమైన సోపానాలను అందించి వాటి ఆధారంగా తమ తమ సమాధానాలను మరింత మెరుగ్గా మార్చుకోవడానికి తోడ్పడుతుంది. మీరు మీ పాఠ్య పుస్తకాలను క్షుణ్ణంగా చదివిన తర్వాత ఈ అభ్యసన దీపికను చదివితే అప్పుడది పాఠ్య పుస్తకాల నుండి, ఉపాధ్యాయుల నుండి మీరు నేర్చుకున్న భావనలను, విషయాలను బలోపేతం చేయడంలో తోడ్పడుతుంది. అతి తక్కువ వ్యవధిలో ఈ అభ్యసన దీపికను మీ ముందుంచడంలో అహర్నిశలూ శ్రమించిన ERTW బృందాన్ని, విషయ నిపుణుల బృందాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

ఈ అభ్యసన దీపికను మరింత సుసంపన్నం చేయడంలోనూ, ఏ అంశంలోనైనా ఒక్క లోపం కూడా లేకుండా ఈ దీపికను తీర్చిదిద్దడంలోను విద్యావ్యవస్థతో ముడిపడివున్న అందరి నుండీ సూచనలను, సలహాలను కోరుకొంటున్నాను.

ఈ అభ్యసన దీపికల్ని మన వెబ్‌సైట్ www.tsbie.cgg.gov.in ద్వారా పొందవచ్చు.

**కమీషనర్ & సెక్రెటరీ**

ఇంటర్మీడియట్ విద్యాశాఖ, తెలంగాణ

# CONTENTS


| | | |
|---|---|---|
| అధ్యాయం - 1 | **ఆర్థిక వృద్ధి , ఆర్థికాభివృద్ధి** | **1** |
| అధ్యాయం - 2 | **జనాభా, మానవ వనరుల అభివృద్ధి** | **6** |
| అధ్యాయం - 3 | **జాతీయ ఆదాయం, పేదరికం, నిరుద్యోగిత** | 9 |
| అధ్యాయం - 4 | **ప్రణాళికలు, నీతి ఆయోగ్** | **17** |
| అధ్యాయం - 5 | **వ్యవసాయ రంగం** | 19 |
| అధ్యాయం - 6 | **పారిశ్రామిక రంగం** | **24** |
| అధ్యాయం - 7 | **తృతీయ రంగం** | 33 |
| అధ్యాయం - 8 | **విదేశీ రంగం** | **35** |
| అధ్యాయం - 9 | **పర్యావరణ అర్థశాస్త్రం** | 37 |
| అధ్యాయం - 10 | **తెలంగాణ ఆర్థిక వ్యవస్థ** | **40** |

అధ్యాయం **1**

# ఆర్థిక వృద్ధి , ఆర్థికాభివృద్ధి

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. ఆర్థిక వృద్ధి**

జ. ఆర్థిక వృద్ధి దేశంలోని వాస్తవ వస్తుసేవల ఉత్పత్తిలోని పెరుగుదలను సూచిస్తుంది. ఆర్థిక వృద్ధి అనేది ఏకోన్ముఖమైన ప్రక్రియ. ఆర్థిక వృద్ధి ఆర్థిక వ్యవస్థలో పరిమాణాత్మకమైన మార్పులనే ప్రాథమికంగా సూచిస్తుంది. ఆర్థిక వృద్ధి అనేది ప్రధానంగా అభివృద్ధి చెందిన దేశాలకు సంబంధించింది.

**2. ఆర్థికాభివృద్ధి**

జ.. ఆర్థికాభివృద్ధి దేశంలో ఆర్థిక వృద్ధితో పాటుగా సాంఘిక, ఆర్థికనిర్మితిలోని పురోగామి, మార్పు లను సూచిస్తుంది. ఆర్థికాభివృద్ధి అనేది బహుముఖ ప్రక్రియ. ఆర్థికాభివృద్ధి అనేది ప్రధానంగా అభివృద్ధి చెందుతున్న దేశాలకు సంబంధించింది.

**3. సమ్మిళిత వృద్ధి**

జ. ఆర్థిక వృద్ధి ప్రక్రియలో ఇంతవరకు చేరని ప్రజలందరిని చేర్చడాన్ని సమ్మిళిత వృద్ధి అంటారు. సమాజంలో అన్నీ వర్గాల ప్రజలు ప్రయోజనం పొందే విధంగా వనరులను న్యాయబద్ధంగా పంపిణీ చేయడాన్ని సమ్మిళిత వృద్ధి అంటారు.

**4. సహజ వనరులు**

జ. ప్రకృతిలో సహజ సిద్ధంగా లభించే వనరులను సహజ వనరులు అంటారు. ఈ వనరులు పుష్కలంగా వుండడం ఆర్థిక వృద్ధికి అవసరం. భూమి, అటవీ సంపద, నదులు మొదలగునవి సహజ వనరుల క్రిందికి వస్తాయి.

**5. బీదరిక విషవలయాలు**

జ. అభివృద్ధి చెందుతున్న, వెనుక బడిన దేశాలు పేదరిక విష వలయాల్లో చిక్కుకొని అభివృద్ధిని సాధించలేకపోయినాయి. పేదవాడు ఎల్లప్పుడు ఈ విషవలయాల్లో చిక్కుకొని వుంటాడు. అల్ప మూలధనం, మార్కెట్ అసంపూర్ణతలు, వెనుకబాటు తనం వల్ల అల్ప ఉత్పాదక శక్తి ఏర్పడి విషవలయాలకు మూలమవుతున్నది.

## దీర్ఘ సమాధాన ప్రశ్నలు (10 మార్కులు)

**1. భారతదేశాన్ని దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి చెందుతున్న దేశాల లక్షణాలను విమర్శనాత్మకంగా విశ్లేషించండి.**

జ. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలకు సంబంధించి సాధారణంగాను, భారత ఆర్థిక వ్యవస్థకు సంబంధించి ప్రత్యేకంగాను కింది లక్షణాలుంటాయి.

1. **అల్పతలసరిఆదాయం:** అభివృద్ధి చెందుతున్న దేశాలలో అల్ప తలసరి ఆదాయం వుంటుంది. ఇది బీదరికాన్ని ప్రతిబింబించుతుంది. 2018లో కొనుగోలు శక్తి సమానత ఆధారంగా భారతీయుని తలసరి స్థూల జాతీయాదాయం 57680. ఇదే సంవత్సరంలో యు.ఎస్.ఏ. లోని సగటు తలసరి స్థూల జాతీయాదాయం భారతదేశంలోని దానికి 6.3 రెట్లుగా ఉంది. స్వాతంత్ర్యం పొందిన నాటి నుంచి చూస్తే ఉత్పత్తి పెరుగుదలలోని ప్రగతి తలసరి ఆదాయంలోని పెరుగుదలలో ప్రతిబించించలేదు. ఎందుకంటే ఉత్పత్తిలోని వృద్ధితో పాటుగా జనాభా పెరుగుదల కూడా వేగంగా ఉండటం జరిగింది. ఉదాహరణకు రంగరాజన్ కమిటీ అంచనాల ప్రకారం 2011-12 సంవత్సరంలో భారతదేశంలో 29.5 శాతం ప్రజలు పేదరిక రేఖకు దిగువన ఉన్నారు. జీవన ప్రమాణ స్థాయి తక్కువగా ఉండటంవల్ల శ్రామిక సామర్థ్యం కూడా తక్కువగా ఉంటుంది.
2. **వ్యవసాయ రంగ ప్రాధాన్యత:** అభివృద్ధి చెందుతున్న దేశాలలో 2/3 వ వంతు ప్రజలు గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్నారు. వీరి ప్రధాన వృత్తి వ్యవసాయం. వ్యవసాయం ఎక్కువగా అనుత్పాదకంగా ఉంటుంది. భారతదేశంలో 2017లో 42.7 శాతం శ్రామికులు వ్యవసాయంలో నిమగ్నమయినారు. అదే విధంగా 2019-20లో GDP లో 16.5 శాతం వ్యవసాయం నుంచి రావడం జరిగింది. వ్యవసాయ రంగంలో సంప్రదాయ సాంకేతికతను అనగా పురాతన సాగు పద్ధతులనే వాడుతున్నారు. వ్యవసాయ భూమిలో ఎక్కువ ప్రాంతానికి ఇప్పటికి నీటి పారుదల సౌకర్యాలు లేవు. నీటి పారుదలకు ముఖ్య ఆధారం వర్షాలే. వ్యవసాయ రంగంలో పాల్గొనే శ్రామికుల ఉత్పాదకత చాలా తక్కువగా ఉంది.
3. **మూలధన లోటు:** అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల మరొక లక్షణం మూలధన పరికరాలు సరిపడే పరిమాణంలో లేకపోవడం. అభివృద్ధి చెందుతున్న దేశాలు "మూలధన బీద లేక అల్ప పొదుపు మరియు అల్ప పెట్టుబడి" ఆర్థిక వ్యవస్థలుగా ఉంటున్నాయి. తక్కువ ఆదాయ స్థాయి తక్కువ పొదుపుకు దారి తీస్తుంది. దీని కారణంగా తక్కువ మూలధన కల్పన ఏర్పడుతుంది. మూలధన లోటు కారణంగా శ్రామికులు, సహజ వనరులు లాంటి ఇతర వనరులు నిరుపయోగంగా ఉంటాయి. భారతదేశంలో పునరుత్పత్తి చేయగల, చేయలేని వనరుల లభ్యత పుష్కలంగా ఉన్నప్పటికీ మూలధన కొరత వల్ల వాటిని పూర్తిగా వినియోగించడం లేదు.
4. **సాంకేతికంగా వెనుకబడి ఉండటం:** పురాతన పద్ధతులను విసర్జించే ప్రక్రియకు, ఆధునిక పద్ధతులను అనుసరించడంలోను మూలధన కొరత అడ్డంకిగా ఉంది. నిరక్షరాస్యత, నైపుణ్యం ఉన్న శ్రామిక శక్తి లేకపోవడం అనేవి వెనుకబడిన ఆర్థిక వ్యవస్థలలో ఆధునిక పద్ధతులు విస్తరించడానికి గొప్ప అవరోధాలుగా ఉన్నాయి. ఆర్థిక వెనుకబాటుతనానికి సాంకేతిక వెనుకబాటుతను కారణంగా ఉండటమే కాకుండా, దాని ఫలితంగా కూడా ఉ ంది. భారతదేశంలో అల్పఉత్పాదకత సాంకేతిక వెనుకబాటుతన పర్యవసానమే. భారతదేశంలో దాదాపు అన్ని రంగాలు సాంకేతికత వినియోగంలో వెనుకబడి ఉన్నాయి. పరిశోధన అభివృద్ధిలో పెట్టే ఖర్చు తక్కువగా ఉంది. అభివృద్ధి చెందిన సాంకేతికత కొన్ని రంగాలకే పరిమితమై ఉంది.

5. **తక్కువ అవస్థాపనా సదుపాయాలు:** బ్యాంకింగ్, విద్య, ప్రజాఆరోగ్యం, తాగునీరు, మురుగు నీటి పారుదల, సాగునీరు, విద్యుత్, రవాణా, సమాచారం మొదలైనవి .అవస్థాపనా సదుపాయాల కిందకి వస్తాయి. ఒక దేశ వ్యవసాయ, పారిశ్రామిక, సేవల రంగాల అభివృద్ధికి ఈ సౌకర్యాలు అతి ముఖ్యమైనవి. పై సదుపాయాలన్నీ భారతదేశంలో ఆశించిన స్థాయిలో లేవు.

6. **జనాభా లక్షణాలు:** దాదాపుగా అన్నీ అభివృద్ధి చెందుతున్న దేశాలలో జనాభా వృద్ధిరేటు అధికంగా వుంది యెందుకంటే అధిక జననాలరేటు మరియు తగ్గుతున్న మరణాల రేటు, జనాభాలో అధికశాతం పిల్లలు, అల్ప ఆయుఃప్రమాణం, అధిక జనసాంద్రత, అధిక శిశు మరణాల రేటు లక్షణాలు ఉన్నాయి.

   అభివృద్ధి చెందుతున్న దేశాలలో జనాభా సగటు వార్షిక వృద్ధిరేటు 2 శాతం గా వుంది. భారతదేశంలో 2011 జనాభా లెక్కల ప్రకారం ఆయుః ప్రమాణం 68.5 సంవత్సరాలు. భారతదేశంలో జనాభా 2011 జనాభా లెక్కల ప్రకారం 121 కోట్లు గా అధిక మొత్తంలో జనాభా వృద్ధి పెరగడం వల్ల వనరులపై మరింత ఒత్తిడి పెరుగుతుంది. ఇటువంటి పరిస్థితులలో మొత్తం ఉత్పత్తిలోని పెరుగుదల కంటే తలసరి ఆదాయం పెరుగుదల తక్కువగా ఉంటుంది. పనిచేసే - వయస్సులో ఉండే జనాభా పెరిగినందు వల్ల భారతదేశానికి జనాభా డివిడెండ్ లభించింది.

7. **అధిక నిరక్షరాస్యత రేటు:** అనేక అల్పాభివృద్ధి చెందిన దేశాలు అధిక నిరక్షరాస్యత వల్ల నష్టపోతున్నాయి. నిరక్షరాస్యత అభివృద్ధి వేగాన్ని తగ్గిస్తుంది. నైపుణ్యాన్ని పొందడానికి కనీస స్థాయి విద్య అవసరం. భౌతిక మూలధనమేగాక ప్రజలు పొందిన జ్ఞానం, శిక్షణ కూడా మూలధనంలో భాగమే. విచారించాల్సిన విషయం ఏమంటే, మానవ అభివృద్ధి సూచికలో (HDI), 2019 రిపోర్టు ప్రకారం 2018లో భారతదేశం 129వ స్థానాన్ని పొందడం. భారతదేశంలో నిరక్షరాస్యత రేటు 1951 నుంచి గణనీయంగా తగ్గింది. పురుషులతో పోల్చితే మహిళలలో ఈ రేటు అధికంగా ఉంది. 2011 జనాభా లెక్కల ప్రకారం ఇండియాలో అక్షరాస్యత రేటు 74.1% గా వుంది.

8. **ద్వంద ఆర్థికవ్యవస్థ:** దాదాపుగా అన్ని అభివృద్ధి చెందుతున్న దేశాలలో ద్వంద ఆర్థిక వ్యవస్థ ఉంది. ఒకటి మార్కెట్ ఆర్థిక వ్యవస్థ అయితే మరొకటి జీవనాధార ఆర్థిక వ్యవస్థ. పట్టణాలలో ఉన్న మార్కెట్ ఆర్థిక వ్యవస్థ ఆధునికంగా ఉంటే, గ్రామాలలో వున్న జీవనాధార ఆర్థిక వ్యవస్థ వెనుకబడినదిగా ఉంటుంది.

   అభివృద్ధి చెందిన పారిశ్రామిక వ్యవస్థ, దేశీయ వెనుకబడిన వ్యవసాయ వ్యవస్థ ఈ రెండూ ఉన్నప్పుడు కూడా ఈ ద్వైవిధ్యం (dualism) ఉంటుంది. గ్రామీణ రంగం పురాతన పద్ధతులను ఉపయోగించి వ్యవసాయ వస్తువులను ఉత్పత్తి చేస్తుంది. విత్త ద్వైవిధ్యాన్ని కూడా సంఘటిత-అసంఘటిత రూపంలో చూడవచ్చు. ద్వంద ఆర్థిక వ్యవస్థ ఆరోగ్యకరమైన ఆర్థిక ప్రగతికి అనుకూలం కాదు.

9. **అల్పాభివృద్ధి చెందిన సహజ వనరులు:** అల్పాభివృద్ధి చెందిన దేశాలలో సహజ వనరులను నిరుపయోగంగా ఉంచడం గాని, అల్ప వినియోగంల చేయడం గాని, దుర్వినియోగం చేయడం గాని జరుగుతుంది. ఒక దేశంలో సహజ వనరుల కొరత ఉండవచ్చు అయితే సాంకేతికతలో, సామాజిక మరియు ఆర్థిక వ్యవస్థలో తగినటువంటి మార్పులు చేసి సహజ వనరుల కొరత సమస్యను అధిగమించడంలో అల్పాభివృద్ధి చెందిన దేశాలు విజయవంతం కాలేదు. దీనికి కారణాలు సహజ వనరులు అందుబాటులో లేకపోవడం, సాంకేతిక పరిజ్ఞానం లేకపోవడం. మూలధన లభ్యత లేకపోవడం, మార్కెటు చిన్నదిగా ఉండటం అని చెప్పవచ్చు.

10. **ఉద్యమిత్వం కొరతగా ఉండటం:** అల్పాభివృద్ధి చెందిన దేశాల మరొక లక్షణం ఉద్యమిత్వ సామర్థ్యం కొరతగా ఉండటం. సామాజిక వ్యవస్థ సృజనాత్మక బుద్ధులను ఉపయోగించుకొనే అవకాశాలను కల్పించకపోవడం వల్ల ఉద్యమిత్వం అభివృద్ధి చెందదు. మార్కెటు పరిమాణం చిన్నదిగా ఉండటం, మూలధన కొరత, అవస్థాపన సౌకర్యాల కొరత, సాంకేతిక వెనుకబాటుతనం, ప్రైవేటు ఆస్తి ఉండకపోవడం, ఒప్పందాలు చేసుకొనే స్వేచ్ఛ ఉండకపోవడం, శాంతి భద్రతల సమస్య అనే అంశాలు అన్నీ సాహస చర్యలకు, ఆరంభయత్నాలకు ప్రతిబంధకాలుగా ఉంటాయి.

11. **నిరుద్యోగిత, ప్రచ్ఛన్న నిరుద్యోగిత:** అల్పాభివృద్ధి చెందిన దేశాలలో బహిర్గత నిరుద్యోగిత, ప్రచ్ఛన్న నిరుద్యోగిత ఎక్కువగా ఉంది. పట్టణీకరణ, విద్యా వ్యాప్తి వల్ల నిరుద్యోగిత విస్తరిస్తుంది. శ్రామిక శక్తి వృద్ధితోపాటుగా పారిశ్రామిక రంగ విస్తరణ జరగడంలేదు. భారతదేశంలో నిరుద్యోగిత సంస్థాగతమైనది, ఎందుకంటే మూలధన కొరతే దీనికి కారణం. భారతీయ వ్యవసాయ రంగంలో వాస్తవంగా అవసరమైన శ్రామికుల సంఖ్య కంటే మించి చాలా అధిక సంఖ్యలో శ్రామికులు పని చేస్తున్నారు. ఈ విధంగా వ్యవసాయ రంగంలో ప్రచ్ఛన్న నిరుద్యోగిత ఉంది. ఇటువంటి శ్రామికులను తొలగించినప్పటికీ వ్యవసాయ ఉత్పత్తి ఏమీ తగ్గదు.

**2. ఆర్థిక వృద్ధి, ఆర్థికాభివృద్ధి భావనలను వివరించండి . వాటి మధ్య తారతమ్యాలు యేవి ?**

జ. సాధారణ సంభాషణలో ఆర్థిక వృద్ధి, ఆర్థికాభివృద్ధి అను రెండు భావనలు ఒకే అర్థాన్ని తెలుపుతూ, ఈ రెండింటి మధ్య తేడా లేనట్లుగా ఉంటుంది. సాధారణంగా ఆర్థిక వృద్ధి అభివృద్ధి చెందిన దేశాల సమస్యలకు సంబంధించినదైతే ఆర్థికాభివృద్ధి అల్పాభివృద్ధి చెందిన దేశాల సమస్యలకు సంబంధించినది. అయితే కొందరు ఆర్థికవేత్తలు ఆర్థిక వృద్ధి, ఆర్థికాభివృద్ధికి మధ్య సరిహద్దులను ఏర్పర్చినారు.

కిండల్ బర్గర్ (C.P.Kindleberger) ప్రకారం "ఆర్థిక వృద్ధి అనేది అధిక ఉత్పత్తిని సూచిస్తే, ఆర్థికాభివృద్ధి అనేది అధిక ఉత్పత్తితో పాటు, ఉత్పత్తికి, పంపిణీకి దోహదపడ్డ సాంకేతిక, సంస్థాపూర్వక మార్పులను సూచిస్తుంది". ఆర్థిక వృద్ధి పదము ప్రధానంగా పరిమాణాత్మక ప్రాధాన్యతను సూచిస్తే, ఆర్థికాభివృద్ధి పదము పరిమాణాత్మక మరియు గుణాత్మక ప్రాధాన్యతలను సూచిస్తుంది.

మాడిసన్ (Maddison) ప్రకారం "ధనిక దేశాలలోని ఆదాయ స్థాయిలోని పెరుగుదలను ఆర్థిక వృద్ధి అని, పేద దేశాలలోని ఆదాయ స్థాయిలోని పెరుగుదలను ఆర్థికాభివృద్ధి అని పిలుస్తాం.

**ఆర్థిక వృద్ధి, ఆర్థికాభివృద్ధిల మధ్య గల తేడాలను కింద ఇవ్వడం జరిగింది..**

| ఆర్థిక వృద్ధి | ఆర్థికాభివృద్ధి |
|---|---|
| ఆర్థిక వృద్ధి దేశంలోని వాస్తవ వస్తుసేవల ఉత్పత్తిలోని పెరుగుదలను సూచిస్తుంది. | ఆర్థికాభివృద్ధి దేశంలో ఆర్థిక వృద్ధితో పాటుగా సాంఘిక, ఆర్థికనిర్మితిలోని పురోగామి, మార్పు లను సూచిస్తుంది. |
| ఆర్థిక వృద్ధి అనేది ఏకోన్ముఖమైన ప్రక్రియ. | ఆర్థికాభివృద్ధి అనేది బహుముఖ ప్రక్రియ. |
| ఆర్థిక వృద్ధి ఆర్థిక వ్యవస్థలో పరిమాణాత్మకమైన మార్పులనే ప్రాథమికంగా సూచిస్తుంది. | ఆర్థికాభివృద్ధి ఆర్థిక వ్యవస్థలోని పరిమాణాత్మక మరియు గుణాత్మక మార్పులను సూచిస్తుంది. |
| ప్రభుత్వ జోక్యం ఉన్నా లేకున్నా ఆర్థిక వృద్ధి ఏర్పడుతుంది. | ఆర్థికాభివృద్ధి ప్రారంభంలో దేశంలో ఉత్పత్తి స్థాయి తక్కువగా ఉంటుంది. కాబట్టి ప్రభుత్వ జోక్యం తప్పనిసరి. |
| అధిక సాంకేతిక ప్రగతి ఉన్నప్పుడు ఆర్థిక వృద్ధి వేగవంతంగా ఉంటుంది | అధిక స్థాయిలో ఆర్థికాభివృద్ధి ప్రజల జీవన నాణ్యతలో పెరుగుదలను ఏర్పరుచుతుంది. |
| సాంప్రదాయ అర్థశాస్త్రంలో వృద్ధి అనేది ఒక కీలక అంశం. వృద్ధిపై మనం దృష్టి సారిస్తే పేదరికం దానంతట అదే నిర్మూలింపబడుతుంది. దీనినే “కింది స్థాయి వరకు అభివృద్ధి ఫలాలు చేరే దృక్పథం' (trickle down approach) అంటారు. | ఆధునిక అర్థశాస్త్రంలో ఆర్థికాభివృద్ధి అనేది ముఖ్యమైన అంశం. దీని ప్రకారం మనం పేదరికంపై దృష్టి సారిస్తే ఆర్థిక వృద్ధి దానంతటదే సాధ్యమవుతుంది. |
| ఆర్థిక వృద్ధి పరిధి సంకుచితమైంది. ఎందుకంటే తలసరి ఆదాయ స్థాయిలోని మార్పుతో మాత్రమే ఆర్థిక వృద్ధికి సంబంధం ఉంది. | ఆర్థిక వృద్ధి కంటే ఆర్థికాభివృద్ధి పరిధి విస్తృతమైనది. ఆదాయ పెరుగుదలనే గాకుండా ఆర్థిక వ్యవస్థలో మెరుగుదలను అభివృద్ధి సూచిస్తుంది. |
| ఆర్థిక వృద్ధి స్వల్ప కాలానికి సంబంధించిన అంశం. సాధారణంగా సంవత్సర ఆధారంగా ఆదాయ మార్పులను కొలుస్తాం. అంటే కాల పరిధి ఒక సంవత్సరంగా ఉండవచ్చు | ఆర్థికాభివృద్ధి అనేది దీర్ఘ కాలానికి సంబంధించిన అంశం. 20 నుంచి 25 సంవత్సరాల వరకు ఉండొచ్చు. సామాజిక, ఆర్థిక, సంస్థాగత వ్యవస్థలు మారాలంటే ఎక్కువ కాలం అవసరం. |
| ఆర్థిక వృద్ధి అనేది ప్రధానంగా అభివృద్ధి చెందిన దేశాలకు సంబంధించింది | ఆర్థికాభివృద్ధి అనేది ప్రధానంగా అభివృద్ధి చెందుతున్న దేశాలకు సంబంధించింది. |
| సామాజిక మార్పు అనేది ఆర్థిక వృద్ధితో సాధ్యం కావచ్చు. లేదా కాకపోవచ్చు. సామాజిక మార్పుకు ప్రాధాన్యతను ఇవ్వకుండా, ఆదాయ స్థాయిలోని మార్పులకే ఆర్థిక వృద్ధి ప్రాధాన్యతను ఇస్తుంది. | సామాజిక మార్పులు ఆర్థికాభివృద్ధిలో తప్పనిసరి. మంచి ఉద్యోగ అవకాశాలు, ఆహార లభ్యత, మంచి ఆరోగ్యం, మంచి విద్య, ప్రజల జీవన ప్రమాణాలలో నిలకడ పెరుగుదల, పర్యావరణ అంశాలకు ప్రాధాన్యత అనేవి ఆర్థికాభివృద్ధిలో ఉంటాయి. |
| ఆర్థిక వ్యవస్థలోని ఆదాయ, సంపదల పంపిణీని ఆర్థిక వృద్ధి తెలియచేయదు. | ఆర్థిక వ్యవస్థలోని ఆదాయ, సంపదల పంపిణీని ఆర్థికాభివృద్ధి తెలియచేస్తుంది |
| ఆర్థిక వృద్ధిని వివిధ సంవత్సరాల ఆదాయ స్థాయిలను పోల్చి కొలుస్తారు. సాధారణంగా సంవత్సరాల వారీగా ఆర్థిక వృద్ధి రేటును పోల్చి దీనిని కొలుస్తారు. | పేదరికం తగ్గింపు, మానవుల అభివృద్ధి, జీవన ప్రమాణాలు అను అంశాలు ప్రధాన పాత్ర వహించే మిశ్రమ సూచికల ద్వారా ఆర్థికాభివృద్ధిని కొలుస్తాం. |

అధ్యాయం **2**

# జనాభా, మానవ వనరుల అభివృద్ధి

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. శిశు మరణాల రేటు**

జ. ఒక సంవత్సర కాలంలో 1,000 జననాలకు మరణించిన శిశువుల నిష్పత్తిని శిశుమరణాల రేటు అంటారు.

**2. జనాభా విస్ఫోటనం**

జ. ఆహార పదార్థాల సరఫరా కంటే జనాభా వేగంగా పెరిగి ఈ అసమతౌల్యం వల్ల అధిక జనాభా సమస్య ఏర్పడుతుంది. మరణాల రేటు తగ్గి, జననాల రేటు పెరిగి , అధిక జనాభాకు దారి తీసింది. దీనిని జనాభా విస్ఫోటనం అంటారు.

**3. అక్షరాస్యతా రేటు**

జ.

$$\text{అక్షరాస్యతా రేటు} = \frac{\text{ఏడు సంవత్సరాల వయస్సుకు పైబడిన జనాభాలో అక్షరాస్యులు}}{\text{మొత్తం జనాభా}} \times 100$$

**4. జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్**

జ. ఆరోగ్య అవస్థాపనా సౌకర్యాలను బలపరిచి, నాణ్యతా పరమైన ఆరోగ్యాన్ని అందుబాటులోకి బాగా తీసుకురావడంతోపాటుగా దాని ఉపయోగాన్ని కూడా పెంచడం ఈ మిషన్ లక్ష్యం. ఈ కింది. ఏర్పాట్ల కోసం ప్రణాళికను రూపొందించారు.

(1) 2008 నాటికి అయిదు లక్షల గుర్తింపు పొందిన సామాజిక ఆరోగ్య కార్యకర్తల ఏర్పాటు.

(2) 2010 నాటికి అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ముగ్గురు నర్సుల సిబ్బంది అన్ని రోజులలో 24 గంటలు సేవలను అందించడం.

(3) 2009 నాటికి ప్రతి జిల్లాలో సంచార వైద్య యూనిట్లను (mobile medical units) స్థాపించడం.

**5. జనని సురక్ష యోజన**

జ. సంస్థాపర అనగా హాస్పిటల్స్లో కాన్పులను ప్రోత్సహిస్తూ ప్రసూతి మరణాలను, శిశు మరణాలను తగ్గించడం ఈ పథకానికి ఉన్న లక్ష్యాలు. అంతేకాకుండా నగదు సహాయం, వైద్య సంరక్షణ రెండింటిని ప్రభుత్వం అందిస్తుంది.

**6. మానవ పేదరిక సూచిక**

జ. మానవ జీవనానికి అవసరమైన అంశాలు దీర్ఘాయువు, పరిజ్ఞానం, ఉన్నత జీవన ప్రమాణాలలో మానవులు కోల్పోయిన లేదా పొందలేకపోయన దానిని తెల్పుతుంది. 1. వయోజనులలో నిరక్షరాస్యుల శాతం, 2. ఆరోగ్య సేవలు, 3. పౌష్టికాహార లోపం,

**7. లింగ నిష్పత్తి**

జ. ఒక దేశంలో 1,000 పురుష జనాభాకు స్త్రీ జనాభా ఎంత అనేది లింగ నిష్పత్తిని లేదా స్త్రీ పురుష నిష్పత్తిని తెలియచేస్తుంది. 2011 సం? భారత దేశంలో 1000 పురుషులకు స్త్రీ నిష్పత్తి 940 గా నమోదయింది.

**8. జననాల రేటు**

జ. ఒక సంవత్సర కాలంలో 1,000 మంది జనాభాకు ఉన్న జననాల నిష్పత్తిని జననాల రేటు అంటారు.

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. ఆర్థికభివృద్ధికి, వృత్తులవారీ వారీ జనాభా విభజనకు మధ్యగల సంభంధం యేమిటీ?**

జ. ఆర్థికాభివృద్ధి దేశంలో ఆర్థిక వృద్ధితో పాటుగా సాంఘిక, ఆర్థికనిర్మితిలోని పురోగామి, మార్పు లను సూచిస్తుంది. ఒక దేశ జనాభా వివిధ రకాలైన వృత్తుల మధ్య విభజించబడటాన్ని 'వృత్తులవారి జనాభా విభజన' అంటారు. వృత్తులను మూడు రకాలుగా విభజించవచ్చు. అవి:

(1) వ్యవసాయం, పశుపోషణ, అడవులు, చేపల పెంపకం మొదలైన వాటిని సమష్టిగా ప్రాథమిక కార్యకలాపాలు అంటారు.

(2) చిన్న తరహా, భారీ తరహా వస్తు తయారీ పరిశ్రమలను ద్వితీయ కార్యకలాపాలు అంటారు.

(3) రవాణా, కమ్యూనికేషన్లు, బ్యాంకింగ్, విత్తం మొదలైన సేవలను సేవా కార్యకలాపాలు అంటారు.

ఆర్థికాభివృద్ధి వృత్తులవారీ విభజన వ్యవసాయ రంగం నుంచి జనాభా పారిశ్రామిక రంగానికి, ఆ తరువాత సేవల రంగానికి బదిలీ కావడాన్ని ఆర్థికాభివృద్ధికి సూచికగా పరిగణించడం జరిగింది. సైమన్ కుజ్నెట్స్ కూడా ఇదే విషయాన్ని పరిశీలించాడు. ఒక దేశంలో అభివృద్ధి ఏర్పడుతున్నప్పుడు ప్రాథమిక రంగంలో పని చేస్తున్న జనాభా శాతం క్రమంగా పరిశ్రమ రంగానికి తరవాత సేవల రంగానికి మారుతుందన్నాడు. భారత దేశంలో వృత్తులవారి జనాభా విభజనను ఈ క్రింది పట్టిక ద్వారా తెలుసుకొనవచ్చు.

| సంవత్సరం | వ్యవసాయం | పరిశ్రమలు | సేవారంగం |
|---|---|---|---|
| 1951 | 72.1 | 10.7 | 17.2 |
| 2010 | 51.1 | 22.4 | 26.5 |

పట్టిక లోని దత్తాంశాన్ని పరిశీలిస్తే 1951 నుంచి 2010 వరకు వ్యవసాయమే ప్రజల ప్రధాన వృత్తిగా ఉన్నట్లు తెలుస్తుంది. 1951 కాలంలో ప్రాథమిక రంగంలో పనిచేస్తున్న శ్రామికుల శాతం 72% ఉంది. 2010 నాటికి ఇది 51 శాతానికి తగ్గింది. స్వాతంత్ర్యానంతరం పారిశ్రామికీకరణ ప్రక్రియ వేగవంతమై ద్వితీయ రంగంలో ఉద్యోగితను పొందిన వ్యక్తుల సంఖ్య గణనీయంగా పెరిగింది. త్వరితగతిన జనాభా పెరుగుదల వల్ల, అంచనాల

కంటే పారిశ్రామిక వృద్ధి రేటు తక్కువగా ఉండటం వల్ల ప్రాథమిక రంగం నుంచి ద్వితీయ రంగానికి తరవాత సేవా రంగానికి శ్రామికులు మారడం జరగలేదు. 1951లో 11% శ్రామికులు ద్వితీయ రంగంలో పని చేస్తే 2010 నాటికి ఈ శాతం 22 కు పెరిగింది. అదే విధంగా 1951లో 17.2 % శ్రామికులు సేవారంగంలో పని చేస్తే 2010 నాటికి ఈ శాతం 26.5% కు పెరిగింది.

**2. జాతీయ ఆరోగ్య విధానం, 2017 ని వివరించండి.**

జ. జాతీయ ఆరోగ్య విధానం, 2017 ఆరోగ్య, సంక్షేమ కేంద్రాల ద్వారా భారీ ప్యాకేజిగా హామీతో కూడిన సర్వతోముఖ ప్రాథమిక ఆరోగ్య సంరక్షణను అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అందరూ సాధ్యమైన అధిక స్థాయిలో ఆరోగ్యాన్ని, సంక్షేమాన్ని పొందేలా చూడడం ఈ విధాన లక్ష్యం. దీనికోసం ఎవరూ ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన కుండానే, నివారణా ఆరోగ్య సంరక్షణ, ఆరోగ్య సంరక్షణ ఉన్నతీకరణ, నాణ్యమైన ఆరోగ్య సేవలు అందరికి అందుబాటులో ఉండటం అనే సాధనాలను ఎన్నుకొన్నారు. ఈ లక్ష్యాన్ని, ఆరోగ్య సంరక్షణ ఎక్కువగా అందుబాటులో ఉండేలా చూడటం, దీని నాణ్యతను పెంచడం, వ్యయాన్ని తగ్గించడం ద్వారా సాధించడం జరుగుతుంది.

ఈ విధాన ప్రధానాంశాలు: (1) హామీ ఆధార విధానం, (2) సూక్ష్మ పోషకాల లోపం, (3) భారత్లో తయారీ ఆరంభ యత్నం, (4) డిజిటల్ ఆరోగ్య వర్తింపు విధానంలోకి ఒక ఆజ్ఞ ఏమంటే, ఆరోగ్య సంరక్షణలో సమాచార సాంకేతికతను వాడటం.

జాతీయ ఆరోగ్య విధానం, 2017కి సంబంధించిన ముఖ్య లక్ష్యాలను కింద ఇవ్వడం జరిగింది

1. న్యూల దేశీయోత్పత్తిలో ప్రస్తుతం ఉన్న 1.15 శాతం ప్రభుత్వ ఆరోగ్య వ్యయాన్ని 2025 వాటికి 2.5 శాతానికి పెంచాలి.
2. ఆయుః ప్రమాణాన్ని 67.5 సంవత్సరాల నుంచి 2025 నాటికి 70 సంవత్సరాలకు పెంచడం.
3. జాతీయ స్థాయిలోను, దిగువ స్థాయిలోను 2025 నాటికి మొత్తం ప్రసూతి రేటును 2.1కి తగ్గించడం.
4. 2019 నాటికి శిశు మరణాల రేటును 28కి తగ్గించడం. శిశు మరణాల రేటు 2016లో 1000 జననాలకు 34గా ఉంది.
5. అంధత్వాన్ని 2025 నాటికి వెయ్యికి 0.25 కి తగ్గించడం, అట్లాగే రోగ భారాన్ని ప్రస్తుత స్థాయిలో 1/3 తగ్గించాలి
6. ప్రస్తుత స్థాయి నుంచి 2025 నాటికి ప్రభుత్వ ఆరోగ్య సౌకర్యాల ఉపయోగాన్ని 50 శాతం వరకు పెంచడం.
7. 2025 నాటికి అప్పుడే పుట్టిన శిశువులలో 90 శాతానికి మించి ఒక సంవత్సరం వయస్సులోవునే పూర్తిగా వ్యాధి నిరోధకాలను పొందాలి.
8. 2025 నాటికి 90 శాతం మించి ప్రసవాలు నైపుణ్యుల సమక్షంలో జరగాలి.
9. ప్రస్తుత పొగాకు వినియోగాన్ని 2020 నాటికి 15 శాతం తగ్గించాలి. అట్లాగే తగ్గించాలి..
10. 2020 నాటికి అందరికి రక్షిత నీటి సౌకర్యం, పారిశుద్ధ్యం అందుబాటులో ఉండాలి

అధ్యాయం **3**

# జాతీయాదాయం, పేదరికం, నిరుద్యోగిత

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. జాతీయ ఆదాయం**

జ. ఒక సంవత్సర కాలంలో ఒక దేశంలో ఉత్పత్తి చేసిన అంతిమ వస్తు సేవల నికర విలువను జాతీయాదాయం అంటారు. అనగా దేశంలోని ప్రజలందరూ సంపాదించిన ఆదాయాన్ని జాతీయాదాయంగా చెప్పవచ్చు. దీనిని కేంద్ర గణాంక సంస్థ లెక్కిస్తుంది.

**2. తలసరి ఆదాయం**

: సగటున ఒక వ్యక్తి సంవత్సరకాలంలో సంపాదించిన ఆదాయాన్ని తలసరి ఆదాయం అంటారు. జాతీయదాయాన్ని జనాభాచే భాగించగా తలసరి ఆదాయం వస్తుంది.

$$\text{తలసరి ఆదాయం} = \frac{\text{జాతీయాదాయం}}{\text{దేశ జనాభా}}$$

**3. దారిద్య రేఖ**

జ. ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రిసర్చ్ (ICMR) ప్రకారం, నెలవారి తలసరి వ్యయ తరగతి యొక్క మద్ధ్యస్థ విలువ ఆధారంగా ఒక వ్యక్తి దినసరి ఆహారం గ్రామ ప్రాంతాల్లో 2,400 క్యాలరీలు, పట్టణ ప్రాంతాల్లో 2,100 క్యాలరీల ఆహారం పొందలేని వారిని దారిద్ర్య రేఖకు దిగువన జీవించే వారిగా వివరించవచ్చు.

**4. పేదరిక వ్యత్యాసం**

జ. పేదరికపు గీత దిగువన గల సగటు దూరం, ఆ గీతకు అనుపాతంగా తెలియజేసే దానిని పేదరిక వ్యత్యాసపు సూచీగా నిర్వచిస్తారు. ఈ క్రింద సూత్రం ఆధారంగా పేదరికపు వ్యత్యాసపు సూచీని గణన చేయవచ్చు.

$$\text{పేదరికపు వ్యత్యాసం} = \frac{\text{పేదరికపు రేఖ} - \text{పేదవాడి సగటు వినియోగ వ్యయం}}{\text{పేదరిక రేఖ}}$$

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. వివిధ నిరుద్యోగిత రకాలను పరిశీలించండి.**

జ. అమలులో వున్న వేతన రేటు వద్ద ఒక వ్యక్తికి పనిచేయాలనే కోరిక వున్నప్పటికి అతనికి ఉద్యోగం దొరకని స్థితిని నిరుధ్యోగం గా చెప్పవచ్చు. నిరుద్యోగితను పలు రకాలుగా వర్గీకరించవచ్చు, అవి:

1. **నిర్మితి సంబంధిత నిరుద్యోగిత (Structural Unemployment):** ఈ రకమైన నిరుద్యోగిత దేశపు ఆర్థిక నిర్మితితో సంబంధం కలిగినదిగా ఉంటుంది. త్వరితగతిన పెరుగుతున్న జనాభా, వారిలో గమనశీలత లేకపోవడం నిరుద్యోగిత వల్ల శ్రామిక డిమాండ్ కంటే శ్రామిక సప్లయ్ అధికంగా ఉండటం వల్ల ఆర్థిక వ్యవస్థలో నిరుద్యోగిత సమస్య ఏర్పడుతుంది. మూలధన సంచయన రేటు తక్కువగా ఉన్నందువల్ల ఉద్యోగ అవకాశాలు పరిమితంగా ఉంటాయి. ఈ రకమైన నిరుద్యోగిత దీర్ఘకాలిక స్వభావాన్ని కలిగి ఉంటుంది. భారతదేశంలోని ప్రధానంగా ఈ కోవలోకి వస్తుంది.
2. **ప్రచ్ఛన్న నిరుద్యోగిత (Disguised Unemployment):** ఉత్పత్తి ప్రక్రియలలో అవసరమయ్యే శ్రామికుల కంటే ఎక్కువ మంది ఉంటే వారిని ప్రచ్ఛన్న నిరుద్యోగులు అని అంటారు. పని చేస్తున్న మొత్తం శ్రామికుల్లో కొంత మందిని తొలగించినప్పటికీ ఉత్పత్తి ఏ మాత్రం తగ్గదు. అలాంటి వారిని ప్రచ్ఛన్న నిరుద్యోగులు అని అంటారు. ప్రచ్ఛన్న నిరుద్యోగి యొక్క ఉపాంత ఉత్పాదకత శూన్యంగా ఉంటుంది. అభివృద్ధి చెందుతున్న దేశాలలోని వ్యావసాయిక రంగంలో ఈ రకమైన నిరుద్యోగిత అధికంగా ఉంటుంది.
3. **ఋతుపరమైన (Seasonal) నిరుద్యోగిత:** ఋతుగత మార్పులను అనుసరించి డిమాండ్లో చోటు చేసుకొనే మార్పు వల్ల ఈ నిరుద్యోగిత ఏర్పడుతుంది. శ్రామికులకు సంవత్సరమంతటా పని దొరకదు. సంవత్సరంలో కొన్ని కొన్ని ఋతువులలో మాత్రమే ఉద్యోగం దొరుకుతుంది. సాధారణంగా వ్యావసాయిక రంగ ప్రాముఖ్యత గల దేశాలలో ఋతుపరమైన నిరుద్యోగిత అధికంగా ఉంటుంది. వ్యావసాయిక కార్యకలాపాల్లో ముఖ్యంగా పంటల సాగు, కోతల సమయాలలో వ్యావసాయిక శ్రామికులకు సంవత్సరంలో 7 నుంచి 8 మాసాల మేరకు పని దొరుకుతుంది. మిగతా సమయాలలో పని దొరకని శ్రామికులను ఋతుపరమైన నిరుద్యోగులు అని అంటారు.
4. **సంఘృష్ట (Frictional) నిరుద్యోగిత :** దేశంలోని శ్రామికులు ఒక వృత్తి నుంచి మరొక వృత్తికి మార్పు చెందే కాలంలో ఏర్పడిన నిరుద్యోగితను సంఘృష్ట నిరుద్యోగిత అని అంటారు. శ్రామిక మార్కెట్లోని అసంపూర్ణతల వల్ల శ్రామికులకు ఉద్యోగ అవకాశాల గురించి సరైన అవగాహన లేకపోవడం వల్ల ఈ రకమైన నిరుద్యోగిత ఏర్పడుతుంది. ఉదాహరణకు, ఒక పరిశ్రమలో పాత యంత్రాల స్థానంలో ఆధునిక యంత్రాలను ప్రవేశపెట్టే క్రమంలో కొత్త నైపుణ్యతలు పాత శ్రామికులకు, లేదా వారిని పనిలోంచి తొలగించినట్లయితే, వారు కొత్త నైపుణ్యతలు సంతరించుకొనే క్రమంలో ఏర్పడే నిరుద్యోగితను సంఘృష్ట నిరుద్యోగిత అనవచ్చు
5. **చక్రీయ నిరుద్యోగిత (Cyclical Unemployment) :** అభివృద్ధి చెందిన దేశాలలోని వ్యాపార కార్యకలాపాల్లో మందకొడితనం ఏర్పడటం వల్ల సాధారణంగా ఏర్పడే నిరుద్యోగితను చక్రీయ నిరుద్యోగిత అని అంటారు. అన్ని దేశాలు వ్యాపార చక్రాల (trade cycles) చట్రంలో ఉంటాయి. కాబట్టి ఉత్పత్తి ఉచ్ఛ దశలో ఉన్నప్పుడు ఉ ద్యోగితా స్థాయి హెచ్చు స్థాయిలో ఉండి, ఉత్పత్తి తగ్గు దశలో ఉన్నప్పుడు ఉద్యోగితా స్థాయి తగ్గుముఖం పట్టి తిరిగి ఈ చక్రీయ భ్రమణంలో ఉద్యోగితా స్థాయిలు మారుతూ ఉండటమే చక్రీయ నిరుద్యోగిత.

6. **సాంకేతిక పరమైన (Technical) నిరుద్యోగిత:** ఆర్థిక వ్యవస్థలో నూతన సాంకేతికత ప్రవేశం వల్ల శ్రామికులు తొలగించబడతారు. ఫలితంగా ఏర్పడే నిరుద్యోగితను సాంకేతిక పరమైన నిరుద్యోగిత అని అంటారు.

**2. భారతదేశంలో పేదరికానికి గల కారణాలను పరిశీలించండి.**

జ. భారతదేశంలోని పేదరికానికి గల కారణాలను కింది విధంగా తెలియజేయవచ్చు:

1. **ఆర్థిక శక్తి కేంద్రీకరణ :** భారతదేశంలో ఆదాయ అసమానతలు అధికంగా ఉండటమే గాక గ్రామాల – నగరాల మధ్య గల వ్యత్యాసం అధికంగా ఉంది. 1990వ దశకం తరవాత ఆదాయ అసమానతలు క్రమంగా. పెరుగుతున్నాయి. ధనవంతులు అభివృద్ధి ఫలితాల వల్ల లాభాన్ని పొందుతున్నారు. కాని పేద వారు తమ జీవన ప్రమాణ స్థాయిని ఏ మాత్రం పెంపొందించుకోలేక పోతున్నారు. అందువల్ల ఆదాయ–సంపద అసమానతలు, ఆర్థిక శక్తి కేంద్రీకరణ వల్ల ధనికులు మరింత ధనికులుగా, పేదవారు మరింత పేదవారిగా తయారవుతున్నారు. ఆర్థికాభివృద్ధి ఫలితాలు పేదవారికి సక్రమంగా చేరడం లేదు.
2. **సహజ వనరుల అల్ప వినియోగం :** దేశంలోని ప్రజల జీవన ప్రమాణ స్థాయిని పెంచుకోవాలంటే జాతీయాదాయ వృద్ధిరేటును పెంపొందించుకోవాల్సిన ఆవశ్యకత ఉంది. దేశంలోని సహజ వనరులను సంపూర్ణంగా, సమర్ధవంతంగా, లాభదాయకంగా వినియోగించుకొన్నప్పుడే జాతీయాదాయం పెరగడానికి ఆస్కారం ఉంటుంది. భారతదేశంలో నదుల నీరు, అటవీ సంపద, ఖనిజ సంపదలను సంపూర్ణంగా ఉపయోగించుకోవడంలేదు.
3. **అధిక జనాభా ఒత్తిడి :** భారతదేశంలో ప్రధాన సమస్య ఏమిటంటే మరణాల రేటు తగ్గి జననాల రేటు చాలా అధికంగా ఉండటం. పెరుగుతున్న జనాభాకు కావాల్సిన ఆహారం, గృహాలు, వైద్యం, విద్య మొదలైన కనీస సౌకర్యాలను కల్పించవలసిన అవసరం ఉంది. జనాభా పెరుగుదల వల్ల శ్రామిక శక్తి పెరుగుతుంది. తత్ఫలితంగా శ్రామికుల డిమాండ్ కంటే సప్లయి అధికమై దేశంలోని నిరుద్యోగం, పేదరికం అనే సమస్యలు పెరుగుతున్నాయి. జనాభా వృద్ధి తలసరి జాతీయాదాయం వృద్ధి రేటు కంటే అధికంగా ఉండటం వల్ల ప్రజల తలసరి ఆదాయం తగ్గి జీవన వ్యయం తగ్గి పేదరికం పెరుగుతుంది.
4. **నిరుద్యోగిత:** భారతదేశంలో అధిక శ్రామిక శక్తి ఉండటం వల్ల అందరికీ లాభదాయకమైన ఉపాధిని కల్పించడమనేది చాలా కష్టంతో కూడుకొన్న పనిగా చెప్పవచ్చు. మూలధన కొరత వల్ల పారిశ్రామికీకరణ మందకొడిగా తయారైనందువల్ల నిరుద్యోగిత ఏర్పడుతుంది. దేశంలోని మొత్తం శ్రామిక శక్తికి ఉపాధి అవకాశాలు కల్పించడానికి సరిపడే మూలధనం లేకపోవడం వల్ల పరిశ్రమలను విస్తరించలేకపోవడం జరుగుతుంది. తత్ఫలితంగా దేశంలో నిరుద్యోగిత పెరగడం వల్ల పేదరికం కూడా పెరుగుతుందని చెపవచ్చు.
5. **నాసి రకం విద్య :** పేద ప్రజలు తక్కువ విద్యను అభ్యసించడం వల్ల దేశాల్లో పేదరికం పెరుతుంది. పేద ప్రజల్లో సాపేక్షిక ఆదాయం తక్కువగా ఉండటానికి విద్యాపరమైన వ్యత్యాసాలు (differences) ప్రధాన కారణంగా ఉంటాయి. పేద తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నత విద్యలు చదివించ లేకపోతున్నారు. విద్య స్థాయి, ఆదాయ సంపాదనల మధ్య ప్రత్యక్ష సంబంధం ఉంటుంది. నిరక్షరాస్యుల ఆదాయం కంటే డిగ్రీ చదివిన వారి ఆదాయం 6 రెట్లు ఎక్కువగాను, ప్రాథమిక విద్యను అభ్యసించిన వారి కంటే 3.5 రెట్లు ఎక్కువగా ఉన్నట్లు గమనించారు.
6. **నిత్యావసరాల లభ్యత తక్కువగా ఉండటం :** నిత్యావసర వస్తువుల లభ్యత తక్కువగా ఉండటం కూడా భారతదేశంలో పేదరికానికి ఒక ముఖ్యమైన కారణం నిత్యావసర వినియోగ వస్తువుల కొరత సరైన పంపిణీ విధానం లేనందువల్ల

పేద ప్రజల జీవన ప్రమాణం తక్కువగా ఉంటుంది. ఎగువన ఉండే ధనికుల, అట్టడుగున ఉండే పేదవారి వినియోగ స్థాయిలలో వ్యత్యాసం అధికంగా ఉంది..

7. **ద్రవ్యోల్బణం** నిరంతర ధరల పెరుగుదల కూడా పేదరికానికి మరొక కారణం. ధరలు పెరగడం వల్ల ద్రవ్య కొనుగోలు శక్తి తగ్గుతుంది. ఫలితంగా దిగువ సమాజంలో మధ్య తరగతి, పేద ప్రజలు మరింత పేదవారు కావడానికి దారితీస్తుంది. కాబట్టి ద్రవ్యోల్బణంవల్ల దేశంలో పేదరికం మరింతగా పెరుగుతుందని చెప్పవచ్చు.

8. **తక్కువ సాంకేతికత:** భారతదేశంలోని పేదరికానికి తక్కువ స్థాయి సాంకేతికత కూడా కారణం అవుతుంది. అభివృద్ధి చెందిన దేశాలలోని సాంకేతికతతో పోల్చినచో తయారీ, వ్యవసాయ రంగంలో చాలా తక్కువ స్థాయి. సాంకేతికతను వాడుతున్నారు. అంతేగాక, మార్కెట్ల సామర్థ్యం, వ్యవస్థాపన, నిర్వహణ, విత్త మార్కెట్లు చాలా తక్కువ స్థాయిలో ఉన్నాయి. తక్కువ సాంకేతకత ఫలితంగా తలసరి ఉత్పాదకత తక్కువ స్థాయిలో ఉంటుంది. పర్యవసానంగా, మూలధన ఉత్పాదకత తక్కువ స్థాయిలో ఉండి తక్కువ ఫలితాలు రావడం వల్ల మన దేశంలో మూలధన సంచయనం తక్కువగా ఉంది. కాబట్టి ఆర్థిక వ్యవస్థలో ఉపాధి కల్పన శ్రామికులందరికి ఉపాధి కల్పించే విధంగా లేనందువల్ల పేదరికం ఇంకా ఉంది.

9. **మూలధన కొరత :** ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి మూలధన సంచయనంపై ఆధారపడి ఉంటుంది. భారతదేశంలో చాలామంది ప్రజలు నిరక్షరాస్యులు, తక్కువ నైపుణ్యత గల వారు కావడం వల్ల పురాతన మూలధన పరికరాలను, సాంప్రదాయిక ఉత్పత్తి పద్ధతులను ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. కారకాల గమనశీలత లేకపోవడం, మార్కెట్ల అసంపూర్ణత వల్ల ప్రజలు ఎక్కువగా జీవనాధార వ్యవసాయం చేస్తారు. అందువల్ల, వారి ఉపాంత ఉత్పాదకత చాలా తక్కువగా ఉంటుంది. తక్కువ ఉత్పాదకతవల్ల తక్కువ పొదుపు, తక్కువ పెట్టుబడి, తక్కువ మూలధన సంచయనాలను గమనించవచ్చు. వాస్తవానికి ఆర్థికాభివృద్ధికి కావలసిన దానికంటే మూలధన సంచయనం తక్కువగా ఉంటుంది.

10. **పంచవర్ష ప్రణాళికలు విఫలం చెందడం:** దేశంలో ప్రజలందరికీ కనీస జీవన స్థాయిని కల్పించడం పంచవర్ష ప్రణాళికల ముఖ్య లక్ష్యం. శ్రీమతి ఇందిరా గాంధి "గరీబీ హఠావో" వినాదం ద్వారా పేదరిక నిర్మూలనకు ఎన్నో చర్యలను తీసుకొంది. పంచవర్ష ప్రణాళికల కాలంలో సాధించిన వృద్ధి రేటు పేదరికాన్ని సమూలంగా నిర్మూలించలేకపోయింది. మొత్తం జనాభాలో 19.3 శాతం జనాభా దారిద్ర్య రేఖ కింద జీవిస్తుండటం పంచవర్ష ప్రణాళికల ద్వారా సమస్య గాఢతను తగ్గించ లేకపోవడాన్ని తెలియజేస్తుంది..

11. **సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణల అభివృద్ధి నమూనా:** ప్రజలకు అధిక సంఖ్యలో ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రధాన వనరుగా ఉన్న వ్యవసాయం, వ్యవసాయాధారిత పరిశ్రమలను ఈ నమూనా విస్మరించింది. ఈ నమూనా మూలధన సాంద్రత అభివృద్ధి తీరును పరిగణనలోకి తీసుకోవడం వల్ల దేశంలో పేదరికం, నిరుద్యోగితలు పెరిగాయి.

12. **సాంఘిక కారణాలు :** భారతదేశంలో ప్రజలు పేదరిక విషవలయంలో చిక్కుకొని జీవిస్తున్నారు. పుట్టినప్పటి నుంచి గిట్టే వరకు చేసే కార్యకలాపాల కోసం అధిక మొత్తంలో ఖర్చు చేస్తారు. తక్కువ ఆదాయాల వల్ల ఋణాలు చేసి పొదుపును పూర్తిగా నిర్లక్ష్యం చేస్తారు. నిరక్షరాస్యత, అమాయకత్వం, మత, కుల సంబంధిత ఆచారాలు, ఉమ్మడి కుటుంబ వ్యవస్థ మొదలైన వాటన్నింటివల్ల ఆధునిక సాంకేతికతను చేపట్టక పోవడం వల్ల గమనశీలత తగ్గి, ప్రజల ఆదాయాలు పెరగక పేదరికం పెరుగుతున్నది.

## దీర్ఘ సమాధాన ప్రశ్నలు (10 మార్కులు)

**1. ఆదాయ, సంపద పంపిణీలోని అసమానతలను ఏ విధంగా తగ్గించగలరో తెలియజేయండి.**

జ. భారతదేశపు పంచవర్ష ప్రణాళికల కాలాలలోని ప్రధాన లక్ష్యాలలో ఆదాయ పంపిణీలోని అసమానతల నిర్మూలన ఒక ప్రధాన లక్ష్యంగా నిర్దేశింపబడింది. ప్రభుత్వం విడుదల చేసిన ప్రణాళికా డాక్యుమెంట్లను, విధానపరమైన తీర్మానాలను తరచి చూసినచో ఆదాయ అసమానతలను తగ్గించడానికి అనేక చర్యలను చేపట్టింది . అందులో కొన్ని ఈ క్రింది విధంగా ఉన్నాయి.

1. **భూసంస్కరణలు, వ్యావసాయిక భూపునఃపంపిణీ:** గ్రామీణ రంగంలో ముఖ్యంగా వ్యావసాయిక భూమి కేంద్రీకరణ వల్ల ఆదాయ అసమానతలు చోటు చేసుకొంటున్నాయి. జమీందారీ పద్ధతిని రద్దు చేయక ముందు పెద్ద మొత్తంలో భూమి భూస్వాముల ఆధీనంలో ఉండటం వల్ల సాగుదారులకు జీవనాధార స్థాయి. మేరకే ఉత్పత్తిని ఇచ్చేవారు. అందువల్ల భూస్వాములు, ఇతర మధ్యవర్తుల రద్దు, భూకమతాలపై గరిష్ట పరిమితి చట్టాలను ప్రవేశపెడుతూ శాసనపరమైన చర్యలను ప్రభుత్వం తీసుకొంది. ఇలాంటి చర్యలను పటిష్ఠవంతంగా అమలు పరిచినచో వ్యావసాయిక భూమి కేంద్రీకరణను తగ్గించడానికి ఆస్కారం ఉంటుంది. కాని దురదృష్టవశాత్తు భూ సంస్కరణల అమలుకోసం తీసుకొనే శాసనపరమైన చర్యల అమలు కూడా నిర్వీర్యం అవుతుంది. పర్యవసానంగా, ఇప్పటికీ కూడా దాదాపు 40 శాతం వ్యావసాయిక భూమిని గ్రామీణ ప్రాంతాలలోని ఎగువ 5 శాతం గృహస్థులే కలిగి ఉన్నారనేది వాస్తవం.
2. **ఏకస్వామ్య వ్యాపార కార్యకలాపాల నియంత్రణ :** ఆదాయ అసమానతలను తగ్గించడానికి ఏకస్వామ్య సంస్థల ప్రవృత్తులను నియంత్రించాల్సిన అవసరం ఉంది. ఏది ఏమైనప్పటికీ, వాస్తవానికి స్వాతంత్ర్యం వచ్చిన రెండు దశాబ్దాల కాలం కంటే ఎక్కువ సంవత్సరాల వరకు కూడా ఏకస్వామ్య సంస్థల వృద్ధిని నియంత్రించే చర్యలు ఏమీ చేపట్టలేదు. 1969వ సంవత్సరంలో ఏకస్వామ్య వ్యాపార కార్యకలాపాల నియంత్రణ చట్టాన్ని (Monopoles. and Restrictive Trade Practices (MRTP) Act) ప్రవేశ పెట్టారు. 1991 సరళీకరణ విధానాలు, పోటీచట్టం వల్ల ఏకస్వామ్య సంస్థలు, వాటి ప్రవృత్తులు, ధోరణులు మరింత బలోపేతమవుతున్నాయి. తత్ఫలితంగా ఆదాయ అసమానతలు కూడా మరింతగా పెరుగుతున్నాయి.
3. **ఉపాధి, వేతన విధానాలు:** నాలుగవ పంచవర్ష ప్రణాళికా కాలం నాటికి కూడా ఉద్యోగ కల్పన లక్ష్యానికి అంతగా ప్రాధాన్యతను ఇవ్వలేదు. ఏది ఏమైనప్పటికీ, నాలుగవ పంచవర్ష ప్రణాళికా ఆరంభం నుంచి
   a. దుర్భిక్ష పీడిత ప్రాంతాల అభివృద్ధి పథకం (%Drought, Prone Areas Programme DPAP),
   b. పనికి ఆహార పథకం (Food for Work Programme - FFWP),
   c. 1978–79లో సమీకృత గ్రామీణాభివృద్ధి పథకాన్ని (IRDP)
   d. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (National Rural Employment | Programme - NREP),
   e. గ్రామీణ భూమిలేని వారికి ఉపాధి హామీ పథకం (Rural Landless Employment Guarantee Programme - RLEGP)
   f. కేంద్రంలో UPA ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (MGNREGS)

   మొదలగు పథకాలను ప్రవేశపెట్టి దేశంలో ఆదాయ అసమానతలను తగ్గించడానికి ప్రయత్నిస్తున్నారు.

4. **సాంఘిక భద్రతా చర్యలు:** దేశంలో చెప్పుకోదగిన సాంఘిక భద్రతా చర్యలు లేకపోయినప్పటికీ, సంఘటిత రంగంలోని శ్రామికులకు ఉపయోగపడే సాంఘిక భద్రతా చర్యలు కొంత వరకు సహాయపడుతున్నాయి. ఉదాహరణకు,

   1. శ్రామికుల యొక్క నష్టపరిహార చట్టం ప్రకారం విధి నిర్వహణలో గాయపడినా, అంగ వైకల్యం కలిగినా, వ్యాధికి గురి అయినా, మరణించినా, పారిశ్రామిక రంగంలోని శ్రామికులకు నష్ట పరిహారం చెల్లిస్తారు.
   2. మెటర్నిటీ బెనిఫిట్ చట్టం ప్రకారం ఉద్యోగం చేస్తున్న మహిళా శ్రామికుల ప్రసూతి కంటే ముందు, తరవాత కొన్ని ప్రయోజనాలు కల్పిస్తున్నారు.
   3. ప్రావిడెంట్ ఫండ్ చట్టం ద్వారా సంఘటిత రంగంలోని శ్రామికులకు లాభాలను కల్పిస్తున్నారు.
   4. ప్రభుత్వం ఉద్యోగ బీమా చట్టం ద్వారా శ్రామికులకు వైద్యం,

   ఈ విధంగా ఆదాయ అసమానతల తీవ్రతను పై చట్టాలు అమలు ద్వారా తగ్గుముఖం పట్టేలా ప్రయత్నాలు చేస్తున్నారు.

5. **కనీస అవసరాల పథకం :** 1970వ దశాబ్ద ప్రారంభ కాలం నుంచి అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఆర్థికవేత్తలు ప్రజలకు కనీస అవసరాల కార్యక్రమాల ఆవశ్యకతను తెలియజేశారు. తక్కువ అభివృద్ధి చెందిన దేశాల్లో ప్రజల ప్రాథమిక కనీస అవసరాలపై ప్రత్యేక దృష్టి పెట్టకపోతే, దేశపు వృద్ధి ఫలితాలు అట్టడుగు ప్రజానీకానికి చేకూరవు అని అభిప్రాయపడ్డారు. తరువాత కనీస అవసరాలకు, ఆర్థిక వృద్ధికి మధ్య సంఘర్షణ ఉండటానికి ఆస్కారం లేదని వాదించారు. ప్రణాళిక రూపకర్తలు కనీస అవసరాల పథకాన్ని అయిదవ (1977) ప్రణాళికలో ప్రవేశపెట్టి, పేదరిక నిర్మూలనతో పాటు ఆర్థిక వృద్ధిని కూడా ఆశయంగా పెట్టుకొన్నారు. ప్రభుత్వం 6వ పంచవర్ష ప్రణాళిక నుంచి ప్రభుత్వ ఏజెన్సీల ద్వారా రాయితీ సేవలను కల్పించి, పేద ప్రజల వినియోగ స్థాయిని పెంచి, గ్రామాల్లో, నగరాల్లో శ్రామికుల ఉత్పాదక సామర్థ్యం పెరిగేలా చర్యలు తీసుకొంటున్నారు.

6. **గ్రామీణ పేదరిక నిర్మూలన పథకాలు:** భారతదేశంలో గ్రామీణ ప్రాంతాల్లో కఠోర పేదరికం ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో భూమిలేని వ్యావసాయిక శ్రామికులు, సన్నకారు, ఉపాంత రైతులు, గ్రామీణ వృత్తుల వారు, షెడ్యూల్డ్ కులాలు, తెగల వారు చాలా పేదరికంలో ఉన్నారు. వీరి ఆదాయ స్థాయిని పెంపొందింపజేయడానికి ప్రభుత్వం కింది మూడు రకాలైన పథకాలను చేపడుతుంది. అవి : (1) గ్రామీణ పేద ప్రజల వనరుల ఆదాయ అభివృద్ధి పథకాలు (2) ప్రత్యేక ప్రాంతాల అభివృద్ధి పథకాలు (3) అనుబంధ ఉద్యోగ అవకాశాలను సృష్టించే పనులు పథకాలు.

7. **పన్నుల వ్యవస్థ (Taxation) :** భారతదేశంలో ఉన్న పన్నుల వ్యవస్థలో ప్రత్యక్ష పన్నులకు పురోగామి స్వభావం ఉంటుంది. ప్రత్యక్ష పన్నుల వల్ల దేశంలో కొద్ది మంది చేతుల్లో కేంద్రీకృతమై ఉన్న సంపదను నిరోధించడానికి. ఆస్కారం ఉంటుంది. అంటే ఆదాయ సంపద అసమానతలను తగ్గించవచ్చు. పన్నుల వ్యవస్థను పటిష్టం చేయడం ద్వారా నల్ల ధనాన్ని అరికట్టి, ఆదాయ – సంపద పంపిణీలో గల తీవ్ర వైషమ్యాలను రూపుమాపవచ్చు.

**2. భారతదేశంలో పేదరికం, నిరుద్యోగితల నివారణ చర్యలను వివరించండి.**

జ. దేశంలోని పేదరికం, నిరుద్యోగాన్ని వేరుగా చూడటానికి వీలు కాదు. భారతదేశ ప్రణాళిక రూపకర్తలు 1950, 1960 దశాబ్దాల కాలంలో విస్తరణ ప్రభావ సిద్ధాంతాన్ని (trickle-down theory) నమ్మి, పేదరికం క్రమంగా,

స్వయం చాలకంగా దానంతట అదే నిర్మూలించ బడుతుందని భావించారు. అయితే ఈ సిద్ధాంత విఫలం కారణంగా ప్రణాళికా ప్రక్రియ లో నిరుద్యోగితను పేదరికాన్నిప్రధాన సమస్యలుగా గుర్తించారు. వీటి నిర్మూలనకు ప్రణాళికా రూపకర్తలు 4 రకాలైన పథకాలను ప్రతిపాదించారు. అవి:

1. గ్రామీణ పేద ప్రజల కోసం ఆదాయ, వనరుల అభివృద్ధి పథకాలు
2. ప్రత్యేక ప్రాంతాల అభివృద్ధి పథకాలు
3. అనుబంధ ఉపాధి అవకాశాల కల్పనకు సంబంధించిన పని పథకాలు
4. పేద ప్రజల ఉత్పాదక సామర్థ్యాన్ని పెంపొందించడానికి వినియోగ స్థాయిని పెంచే కనీస సదుపాయాల పథకాలు

1. **ఆదాయ, వనరుల అభివృద్ధి పథకాలు:** భారతదేశంలో పలు ఆదాయ, వనరుల అభివృద్ధి పథకాలు అమలులో ఉన్నాయి. కొన్ని పథకాలు 1970 నుంచి, మరికొన్ని పథకాలను ఇటీవల ప్రవేశపెట్టారు. వీటి లక్ష్యం గ్రామీణ పేద ప్రజల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడం. అందులో ముఖ్యమైనవి: సన్నకారు రైతుల అభివృద్ధి పథకం (SFDA), ఉపాంత రైతులు, వ్యవసాయ శ్రామికుల సంస్థ (MFAL), సమీకృత గ్రామీణాభివృద్ధి పథకం (IRDP) లాంటివాటిని అమలుచేయడం ద్వారా గ్రామీణ పేద ప్రజల ఆదాయ వనరులను అభివృద్ధి చేయడానికి కృషి జరిగింది
2. **ప్రత్యేక ప్రాంతాల అభివృద్ధి పథకాలు:** ఇందులో దుర్భిక్ష ప్రాంతాల అభివృద్ధి పథకం (DPAP), ఏడారి ప్రాంతాల అభివృద్ధి పథకం (DPA), కొండ ప్రాంతాల అభివృద్ధి పథకం (HADP) మొదలైన పథకాలు. ఉన్నాయి. వీటి ద్వారా అడవులు, పొడి మొదలైన వాటిని అభిలషణీయంగా వినియోగించుకొని పేద ప్రజల ఆదాయ స్థాయిని పెంపొందింపజేయడం ఈ ప్రత్యేక ప్రాంతాల అభివృద్ధి పథకాల ముఖ్య ఉద్దేశం.
3. **ఉపాధి కల్పన లేదా జాతీయ గ్రామీణ ఉపాధి కల్పనా పథకం:** జాతీయ గ్రామీణ ఉపాధి పథకం (Nation Rural Employment Programme - NREP), గ్రామీణ భూమిలేని వారి ఉద్యోగితా హామీ పథకం (Re Landless Employment Guarantee Programme - RLEGP), పనికి ఆహార పథకం (Food for Work Programme - PAP) ప్రధాన మంత్రి సమగ్ర పట్టణ పేదరిక నిర్మూలన పథకం (Prime Minister Integrated Urban over Eradication programme - PMUPEP) మొదలైన పథకాల ద్వారా పేద ప్రజలకు అనుబంధ ఉపాధి అవకాశాలను కల్పించడమే లక్ష్యం జాతీయ గ్రామీణ ఉపాధి పథకం (NREP) తరవాతి కాలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి కల్పనా పథకంగా (Mahatma Gandhi National Rural Employment Generation Programme -MGNREGP) రూపాంతరం చెందింది.
4. **కనీస అవసరాల పథకాలు, ఇరవై సూత్రాల పథకం:** వీటి ద్వారా ప్రజలకు కనీస అవసరాలను కల్పించి, పేద ప్రజల వినియోగ స్థాయిని పెంచి, ఉత్పాదక సామర్థ్యాన్ని మెరుగు పరచడం ముఖ్య ఉద్దేశం. ప్రాథమిక విద్య ఆరోగ్యం, నీటి సరఫరా, రోడ్లు, విద్యుద్దీకరణ, గృహాలు, పౌష్టిక ఆహారం మొదలైన కనీస అవసరాలను గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నివసించే పేద ప్రజలకు కల్పించి, వారి సామర్థ్యాన్ని పెంపొందింపజేయడం పథకాల లక్ష్యం. భారతదేశంలో ఇటీవలి కాలంలో రెండు రకాలైన వ్యూహాలతో ప్రభుత్వం పేదరిక నిర్మూలన సమస్యకు ప్రయత్నిస్తుంది.

   i. అధిక శ్రామిక శక్తికి ఉపాధిని కలగజేసే విధంగా ఉత్పత్తి రంగాలను విస్తృత పరచడం.

ii. విద్య నైపుణ్య కల్పన, ఆరోగ్య భద్రత ద్వారా పేదవారి సాధికారతను పెంచడం వల్ల, ఉత్పత్తి రంగాల్లో ప్రవేశించి, పోటీతత్వం ద్వారా అధిక ఆదాయాలను పొంది పేదరికం నుంచి బయటపడతారు. ఈ విధానం పేదరిక సమస్యను పరిష్కరిస్తుంది

ఆమర్త్యసేన్ యొక్క అస్తిత్వపు దృక్పథం, అంటే పై అంశాలన్నింటిని ఒక హక్కుగా పొందగలిగి ఉండటం వారి సామర్థ్య పాటవాలను పెంపొందింప చేస్తుంది. దేశంలో నెలకొని ఉన్న పేదరికపు తీవ్రతను తగ్గించే క్రమంలో ప్రభుత్వం ఎలాంటి ప్రయత్నం కొనసాగిస్తుందో అనేది కింది కొన్ని ముఖ్యమైన వ్యూహాలను గమనించినట్లయితే అవగతమవుతుంది. అవి

(1) సరళీకరణ, స్థూల దేశీయోత్పత్తి వృద్ధికి బదులు పేదవారి వృద్ధికి అనుకూలమైన వ్యూహాన్ని అమలు పరచడం. ఈ క్రమంలోనే సమ్మిళిత వృద్ధి వ్యూహాన్ని 11వ ప్రణాళికా కాలం నుంచి అమలు చేస్తున్నారు.

(2) వ్యావసాయిక వృద్ధిని ప్రోత్సహించడం.

(3) అవ్యవస్థీకృత రంగంలోని ఉపాధి నాణ్యతను, ఉత్పాదకతను పెంచడం.

(4) పేదరికాన్ని నిర్మూలించడం కోసం వృద్ధి ప్రక్రియలో వేతనాల వాటాను పెంపొందింపజేయడం.

(5) విద్య, నైపుణ్యతల ద్వారా పేదవారికి సాధికారతను చేకూర్చడం.

(6) మెరుగైన ఆరోగ్య సదుపాయాల ద్వారా పేదవారికి సాధికారతను చేకూర్చడం.

(7) గృహ వసతిని కల్పిస్తూ పేదవారికి సాధికారితను ఆపాదించడం.

(8) ఐ.టి. రంగాన్ని విస్తృతపరుస్తూ నైపుణ్యం ద్వారా పేదవారికి సాధికారతను చేకూర్చడం,

(9) MGNREGP ద్వారా ఉపాధిని కల్పించడం

పై విశ్లేషణను అనుసరించి సంక్షిప్తంగా చెప్పాలంటే పేదవారి ఆదాయ స్థాయిని పెంచడం కోసం పేదవారికి అనుకూలంగా గల వృద్ధి వ్యూహాన్ని సమ్మిళిత వృద్ధిగా పేర్కొని దీనిని అమలు చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది.

2014 తరువాత ప్రధానమంత్రి నరేంద్ర మోడి గారు ప్రధాన మంత్రి జనధన్ యోజన (PMJDY) మరియు ప్రధానమంత్రి గ్రామీణ ఆవాస్ యోజన వంటి పథకాలను కూడా ప్రవేశ పెట్టారు.

అధ్యాయం **4**

# ప్రణాళికలు, నీతి ఆయోగ్

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. సంతులిత ప్రాంతీయాభివృద్ధి**

జ. ఒక దేశంలో అన్నీ ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయడాన్ని సంతులిత ప్రాంతీయాభివృద్ధి అంటారు.

**2. నీతి ఆయోగ్**

జ. ప్రణాళికా సంఘం స్థానంలో 'నీతి ఆయోగ్' సంస్థను భారతదేశ కేంద్ర ప్రభుత్వం జనవరి 1, 2015 నాడు స్థాపించింది. విమర్శనాత్మక, దిశాత్మక వ్యూహాత్మక మౌళిక సలహాలను ఆర్థిక ప్రక్రియకు అందించడానికి నీతి ఆయోగ్ను ఏర్పాటు చేశారు.

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. ప్రణాళిక అంటే ఏమిటి? వివరించండి.**

జ. నిర్ణీత కాల వ్యవధిలో నిర్దిష్ట ప్రమాణాలను, లక్ష్యాలను సాధించడానికి ఆర్థిక వ్యవస్థను దేశంలోని ఒక కేంద్రీయ వ్యవస్థ నియంత్రించడమే ఆర్థిక ప్రణాళిక. భారత దేశంలో ప్రణాళికను పంచ వర్ష (5 సంవత్సరాల) ప్రణాళికగ చెప్పవచ్చు. దీని రూపకల్పనకు "ప్రణాళిక సంఘాన్ని" 1950 లో ఏర్పాటు చేశారు. తరువాత జనవరి ఒకటి 2015 న ప్రణాళిక సంఘం స్థానంలో "నీతి ఆయోగ్" ను ఏర్పాటు చేశారు.

**ప్రణాళికల ప్రాధాన్యత:**

(i) జాతీయ వనరులు, సామాజిక ఆర్థిక అవసరాలకు అనుగుణంగా ఉపయోగించబడతాయి

(ii) పారిశ్రామిక, వ్యవసాయ రంగాలలో అభివృద్ధి రేటు అధికంగా ఉండటానికి సహాయపడతాయి.

(iii) ఉపాధి కల్పన ద్వారా ఆదాయ స్థాయిని పెంచడానికి ప్రణాళికలు దోహదపడతాయి

(iv) దేశ జనాభాలో అధిక శాతం ప్రజలకు ఆర్థిక భద్రతను కల్పిస్తాయి.

(v) సంతులిత ప్రాంతీయాభివృద్ధికి ప్రణాళికల ద్వారా నిధుల కేటాయింపు సమర్ధవంతంగా జరుగుతుంది.

(vi) ఆర్థిక వ్యవస్థకు దీర్ఘకాలిక ప్రయోజనాలను ప్రణాళికలు సమకూరుస్తాయి.

(vii) ప్రజలందరికీ సమాన అవకాశాలను కల్పించి సామాజిక సమానత్వం, సామాజిక భద్రత, సామాజిక న్యాయం అందజేయడానికి ప్రణాళికలు శక్తివంతమైన సాధనాలు,

(viii) భావితరాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఉత్పాదక వనరులను వృధా చేయకుండా పొదుపుగా వినియోగించు కోవడానికి ప్రణాళికలు తోడ్పడతాయి.

(ix) ప్రణాళికల ద్వారా చాలా దేశాలు వివిధ రంగాలలో వృద్ధి రేటును ఎంతో పెంచుకోగలిగాయని ప్రణాళికాబద్ధం ఆర్థిక వ్యవస్థలు అనుభవ పూర్వకంగా తెలియజేశాయి.

(x) పొదుపు పెట్టుబడుల మధ్య సమతుల్యతలను సాధించి వ్యాపార చక్రాలను అదుపు చేయడానికి ప్రణాళికలు ఎంతో దోహదపడతాయి.

(xi) సామాజిక లక్ష్యాల (social goals) ను దృష్టిలో ఉంచుకొని, సామాజిక లబ్ధికి (social gain) ప్రణాళికాబద్ధమైన ఆర్థిక వ్యవస్థ ప్రాధాన్యతను ఇస్తుంది.

**2. నీతి ఆయోగ్ పై లఘు వాఖ్యను రాయండి.**

జ. ప్రణాళికా సంఘం స్థానంలో 'నీతి ఆయోగ్' సంస్థను భారతదేశ కేంద్ర ప్రభుత్వం జనవరి 1, 2015 నాడు స్థాపించింది. రాష్ట్ర ప్రభుత్వాలతో, ప్రధాన సంస్థలతో, నిపుణులతో, మేధావులతో విస్తృతంగా చర్చించి ఈ సంస్థను ఏర్పాటు చేశారు. విమర్శనాత్మక, దిశాత్మక వ్యూహాత్మక మౌళిక సలహాలను ఆర్థిక ప్రక్రియకు అందించడానికి నీతి ఆయోగ్ను ఏర్పాటు చేశారు.

**నీతి లక్ష్యాలు**

మొదటి నుంచి ఆఖరి దశ వరకు సహాయకారిగా ఉన్న ప్రభుత్వ పాత్రను మార్చి రాష్ట్రాలు పటిష్టంగా ఉండేందుకు దోహదపడే రీతిలో ప్రభుత్వ పనితీరును మార్చడం.

1. వ్యవసాయదారులకు ప్రయోజనం కలుగచేసే విధంగా వ్యవసాయ ఉత్పత్తులను, ఆహార భద్రతను సమ్మిళితం చేయడం.
2. శాస్త్రీయ, మేధోపరమైన వ్యవస్థాపక శక్తులతో కూడిన మానవ మూలధనాన్ని (intellectual human capital) పెంపొందించడం.
3. అభివృద్ధి ప్రక్రియలో విదేశాల్లో స్థిరపడిన భారతీయులను (non-resident Indians) భాగస్వామ్యులను చేయడం.
4. పెరుగుతున్న పట్టణ ప్రాంతాలను ఆవాసయోగ్యంగా రూపొందించడానికి అవసరమైన ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన ఉపయోగితను మెరుగుపరచడం.
5. సాంకేతిక విజ్ఞానాన్ని ఉపయోగించడం ద్వారా సుపరిపాలనను ప్రోత్సహించడం.

**నీతి వ్యవస్థ నిర్మాణం** (Organizational Structure of NITI)

| | | | |
|---|---|---|---|
| 1. | అధ్యక్షులు | : | దేశ ప్రధాన మంత్రి |
| 2. | ఉపాధ్యక్షులు | : | ప్రధాన మంత్రిచే నియమించబడే వ్యక్తి |
| 3. | సభ్యులు | : | 1. పూర్తి కాలపు సభ్యులు 2. పూర్తి కాలం కాని సభ్యులు దేశంలోని ప్రధాన విశ్వవిద్యాలయాలు పరిశోధన సంస్థల నుంచి రొటేషన్ ఎఎప్రాతిపదికపై ఇద్దరు సభ్యులు. |
| 4. | ఎక్స్ అఫిషియో సభ్యులు | : | కేంద్ర మంత్రిమండలి నుంచి నలుగురికి మించకుండా ప్రధాన మంత్రిచే నియమించబడే వ్యక్తులు. |
| 5. | ముఖ్య కార్య నిర్వహణ అధికారులు | : | భారత ప్రభుత్వ కార్యదర్శి స్థాయిలో నిర్దిష్ట కాల వ్యవధి కోసం ప్రధాన మంత్రిచే నియమించబడే వ్యక్తులు. |

అధ్యాయం **5**

# వ్యవసాయరంగం

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. హరిత విప్లవం**

జ. అధిక దిగుమడి నిచ్చే వంగడాలు, రసాయన ఎరువులు లాంటి ఆధునిక ఉత్పాదకాల సహాయంతో 1960–1970 మధ్యలో వ్యవసాయ ఉత్పాదకత, ఉత్పత్తిలో సాధించిన పెరుగుదలను హరిత విప్లవం అన్నారు. భారతదేశంలో హరిత విప్లవ పితామహుడుగా MS స్వామినాథన్ గారిని పేర్కొనవచ్చు.

**2. నీటి పారుదల**

జ. నీటి పారుదుల సౌకర్యం వలన వ్యవసాయ ఉత్పాదకత హెక్టారుకు ప్రతి సం. మూడు రెట్లు పెరిగే అవకాశం ఉంది. అందువలన వ్యవసాయ ఉత్పాదకతను పెంచడానికి నీటిపారుదల అవస్థాపన తప్పనిసరి.

**3. గిడ్డంగి సౌకర్యాలు**

జ. రైతులు, ముఖ్యంగా చిన్నకారు, సన్నకారు రైతులు వారి వస్తూత్పత్తిని నష్టపోయే ధరలకు అమ్మకుండా ఉండటానికి వీలుగా గ్రామాలు, పట్టణాల్లో గిడ్డంగి సౌకర్యాలు స్థాపించబడ్డాయి. వ్యవసాయ ఉత్పత్తులను నిలువ చేయడానికి 1957 లో కేంద్ర గిడ్డంగి కార్పోరేషన్ (CWC) స్థాపించబడింది. ఇంతేగాక జాతీయ స్థాయిలో భారత ఆహార సంస్థ (FCI) స్థాపించబడింది.

**4. వ్యవసాయ ఉత్పాదకత**

జ. ఒక హెక్టారులో పండే సగటు ఉత్పత్తి పరిమాణంను ఉత్పాదకత అంటారు. భారతదేశంలో వ్యవసాయ ఉత్పాదకత అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చినప్పుడు చాలా తక్కువగా ఉంది. ఉదాహరణకు 2014 సం.లో ఒక హెక్టారుకు గోధుమల ఉత్పాకత అమెరికాలో 10,073 కిలోలు, భారతదేశంలో ఒక హెక్టారుకు 3000 కిలోలుగా ఉంది.

**5. ప్రాంతీయ గ్రామీణ బాంకులు**

జ. సహకార సంఘాలు భర్తీచేయని పరపతిని అందించడంలో వాణిజ్య బ్యాంకులు భౌగోళికంగా అన్నీ ప్రాంతాలకు విస్తరింపబడలేదు. దీని నివారణ కోసం శ్రీ ఎం. నరసింహం అధ్యక్షతన నియమించిన కమిటీ సిఫారసు ఆధారంగా ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల స్థాపనను అక్టోబర్ 2, 1975 లో చేసింది. చిన్న,ఉపాంత రైతులు, భూమిలేని

శ్రామికులు, కుల వృత్తులు, చిన్న ఉద్యమదారులకు అవసరమయ్యే పరపతి  అందించడం ఈ బాంకుల ముఖ్య లక్ష్యం.

**6. ఆహార భద్రత**

జ. ఐక్యరాజ్యసమితి కమిటీ ప్రకారం "ప్రజలందరికీ అన్ని కాలాలలో చురుకైన, ఆరోగ్యవంతమైన జీవనానికి తమ అభిరుచి మరియు ఆహారపు అలవాట్ల ప్రకారం తగినంత సురక్షితమైన, పౌష్టికాహారం భౌతికంగా, సామాజికంగా, ఆర్థికంగా అందుబాటులో ఉండటం"ను ఆహారభద్రత.

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. భారతదేశ ప్రధాన వ్యవసాయ పంటల ఉత్పత్తిలో గల ధోరణులను వ్రాయండి.**

జ. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ప్రారంభంలో ప్రధాన పంటల ఉత్పాదకత, ఉత్పత్తి చాలా తక్కువగా ఉన్నప్పటికీ భారతదేశం 60వ దశకం రెండవ భాగంలో అనుసరించిన నూతన వ్యవసాయిక వ్యూహం వలన 70వ దశకంలో పెరిగింది. వ్యవసాయ ఉత్పాదకత, ఉత్పత్తిలో వచ్చిన గణనీయమైన పెరుగుదలనే హరిత విప్లవం అన్నారు. ప్రధాన పంటల ఉత్పాదకత, ఉత్పత్తిలో వచ్చిన పెరుగుదల 1950–51 సం. నుండి 2018–19 సం. వరకు ఈ క్రింద విధంగా వున్నది.

**ఇక ప్రధాన పంటల ఉత్పత్తి ధోరణిని ఈ క్రింది విధంగా వున్నది:**

1. 1950–51 సంవత్సరం నుండి 2018–19 నం రాల మధ్యకాలంలో ఆహారధాన్యాల ఉత్పత్తి 50.8 మిలియన్ టన్నుల నుండి 285 మిలియన్ టన్నులకు పెరిగింది.
2. అదేకాలంలో బియ్యం ఉత్పత్తి 20.5 మి.ట నుండి 116.4 మి.టలకు, పెరిగింది.
3. గోధుమల ఉత్పత్తి 6.4 మి.ట నుండి 102.2 మి.టలకు, పెరిగింది.
4. మొక్కజొన్నల ఉత్పత్తి 1.7 మి.ట నుండి 27: 2 మి.టలకు, పెరిగింది.
5. పప్పుధాన్యాల ఉత్పత్తి 8.4 మి.ట నుండి 23.4 మి.ట లకు, పెరిగింది.
6. నూనె గింజల ఉత్పత్తి 5.1 మి.ట నుండి 23.4మి.టలకు పెరిగింది.

ప్రధాన పంటల ఉత్పత్తి విషయంలో కూడా ఎక్కువ పెరుగుదల గోధుమల ఉత్పత్తిలో ఉండగా తక్కువ పెరుగుదల పప్పు ధాన్యాల ఉత్పత్తిలో ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన భూసంస్కరణలు, నూతన వ్యవసాయిక వ్యూహం, పప్పుధాన్యాలు మరియు నూనె గింజలకు చెందిన సాంకేతిక కార్యక్రమాలు, ఉచిత మరియు సబ్సిడీతో కూడిన విద్యుత్, విత్తనాలు, ఎరువులు, నీటిపారుదల, వ్యవసాయ యంత్రపరికరాలు లాంటి ఉత్పాదకాల సరఫరా, వ్యవసాయ మార్కెటింగ్ మరియు వ్యవసాయ పరపతి అవస్థాపనను బలోపేతం చేయడం లాంటి చర్యలు ఈ వ్యవసాయ వృద్ధిలో సహాయపడ్డాయి.

**2. గ్రామీణ రుణగ్రస్తతకు కారణాలేవి?**

జ. భారతదేశ జనాభాలో సుమారు 70 శాతం ప్రజలు గ్రామాల్లో నివసిస్తున్నారు. అయితే ఈ ప్రజలు తాము పొందిన రుణాల్లో ఎక్కువ మొత్తం అనుత్పాదక అవసరాలపై ఖర్చు చేస్తారు. అందువల్ల వీరు పాత రుణాలను తీర్చలేక పోతున్నారు. ఎప్పుడైతే వారికి సంస్థాపరమైన రుణం తక్కువగా లభిస్తుందో లేదా అసలు లభించదో

అప్పుడు వారు అన్యాయమైన వడ్డీ తీసుకొనే వడ్డీ వ్యాపారుల వద్దకు వెళ్తారు. ఎందుకంటే వీరు వెంటనే గ్రామాల్లో అందుబాటులో ఉంటారు. ఈ ప్రజలు వాళ్ళ ఆస్తులను కోల్పోతున్నా సరే అధిక వడ్డీ రేట్లకు రుణం తీసుకొంటూ వడ్డీ వ్యాపారుల కంబంధ హస్తాల్లో చిక్కుకుంటున్నారు.

**గ్రామీణ రుణగ్రస్తతకు గల కారణాలు:**

(1) పేదరికం, తక్కువ స్థాయి పొదుపులు, పంట నష్టపోవడం.

(2) పొలాలను బాగుపరచి అభివృద్ధి చేయడానికి అప్పులు చేయడం..

(3) అనుత్పాదక పనుల కోసం అప్పులు  చేయడం.

(3) తల్లిదండ్రుల నుంచి వారసత్వంగా అప్పులు సంక్రమించడం.

(4) సంస్థాగతం కాని రుణ మార్గాలపైన ఎక్కువగా ఆధారపడటం.

(5) పంటలకు మద్దతు ధరలు తగినంతగా లేకపోవడం.

(6) సేద్యపు ఖర్చులు బాగా పెరిగిపోవడం.

**3. సంస్థాపూర్వకం కాని వ్యవసాయ పరపతి మూలాధారాల లోపాలు ఏమిటి?**

జ. సంస్థాపూర్వకం కాని ఆధారాల్లో వడ్డీ వ్యాపారులు, భూస్వాములు, వ్యాపారస్థులు, కమీషన్ ఏజెంట్లు, బంధువులు, మిత్రులు మొదలైన వారు ఉంటారు. 1951-52 లో వ్యవసాయ పరపతికి సంబంధించి సంస్థాపూర్వకం కాని మార్గంలో వ్యవసాయదారులు 93 శాతం రుణాన్ని పొందితే ప్రభుత్వం కేవలం 7 శాతం పరపతిని సమకూర్చింది. వడ్డీ వ్యాపారులు, భూస్వాములు ఉత్పాదక, అనుత్పాదక రుణాలను కల్పిస్తారు. వీరు ఏ సమయంలోనైనా వ్యవసాయదారులకు సులభంగా అందుబాటులో ఉంటారు. అయితే ఈ రకమైన పరపతి వ్యవస్థలో అనేక లోపాలు ఉన్నాయి.

1. ఈ రకమైన వ్యవస్థ వడ్డీ వసూళ్ళలో ఏకరూపత ఉండదు. అత్యధిక వడ్డీ 18 నుంచి 50 శాతం వరకు కూడా ఉంటుంది.
2. చిన్న రైతులను గ్రామీణ ప్రజలను మోసం చేయడమే ప్రధాన వుద్దేశంగా వుంటుంది.
3. వ్యవసాయ భూమిని ఇతర ఆస్తులను కూడా స్వాధీనం చేసుకొంటారు.
4. భూమి లేని శ్రామికులు బలవంతంగా బానిసలుగా మారే అవకాశం ఈ వ్యవస్థలో ఉంటుంది.
5. సంస్థాపూర్వకం కాని పరపతిలో చట్ట బద్ధత వుండదు.

## దీర్ఘ సమాధాన ప్రశ్నలు (10 మార్కులు)

**1. వ్యవసాయంలో అల్ప ఉత్పాదకతకు కారణాలను విశదీకరించండి.**

జ. ఒక హెక్టారులో పండే సగటు ఉత్పత్తి పరిమాణంను ఉత్పాదకత అంటారు. భారతదేశంలో వ్యవసాయ ఉత్పాదకత అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చినప్పుడు చాలా తక్కువగా ఉంది. ఉదాహరణకు ఒక హెక్టారుకు గోధుమల ఉత్పాకత అమెరికాలో 10,073 కిలోలు కాగా 2018-19 సం.లో భారతదేశంలో 3000 కిలోలుగా ఉంది.

**భారతదేశంలో వ్యవసాయ ఉత్పాదకత తక్కువగా ఉండటానికి గల కారణాలను పరిశీలిద్దాం:**

**A. సాధారణ కారణాలు**

(1) **సాంఘిక వాతావరణం:** వ్యవసాయ అభివృద్ధికి గ్రామీణ ప్రాంతాల్లోని సాంఘిక వాతావరణం అవరోధంగా ఉంది. ఎక్కువ మంది భారతీయ రైతులు నిరక్షరాస్యులు, మూఢ నమ్మకాలను, పాత ఆలోచనలను పాటిస్తారు. నూతన వ్యవసాయ పద్ధతులను తొందరగా స్వీకరించరు.

(2) **భూమిపైన జనాభా ఒత్తిడి:** భూమిపైన జనాభా ఒత్తిడి అధికంగా ఉంది. వ్యవసాయేతర రంగాలు మొత్తం శ్రామికులకు ఉద్యోగితను కల్పించలేకపోతున్నాయి. అందుకే భూమిపైన జనాభా ఒత్తిడి నిర్విరామంగా పెరుగుతుంది. భూకమతాల విభజనకు, విఘటనకు భూమిపైన పెరిగే జనాభా ఒత్తిడి కొంతమేరకు కారణమని చెపవచ్చు. చిన్న, లాభకరం కాని భూకమతాలలో ఉత్పాదకత తక్కువగా ఉంది.

(3) **భూసారం క్షీణించడం :** దేశంలోని 329 మిలియన్ల హెక్టార్ల భూమిలోని సుమారు సగం భూమిలో భూసారం క్షీణించింది. 43% భూమిలో చాలా ఎక్కువగా భూసారం క్షీణించినందువల్ల 33–67 శాతం వరకు దిగుబడి నష్టం జరుగుతుంది. 5% భూమి ఉపయోగకరం కాని విధంగా దెబ్బతిన్నది. భారత దేశంలో వ్యవసాయ దిగుబడి తక్కువగా ఉండటానికి ముఖ్య కారణం భూసారం క్షీణించడమే.

(4) **అవస్థాపన సౌకర్యాల కొరత:** రోడ్లు, కమ్యూనికేషన్లు, మార్కెటింగ్, పరపతి, విద్యుచ్ఛక్తి, మురుగు నీటి పారుదల లాంటి అవస్థాపన సౌకర్యాలు కొరతగా ఉన్నందువల్ల వ్యవసాయ ఉత్పాదకత తక్కువగా ఉంది. ఈ విషయంలో వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు చాలా చర్యలను తీసుకున్నాయి. ఫలితంగా రోజు రోజుకు పరిస్థితి మెరుగవుతుంది.

**B. సంస్థాగత కారణాలు**

(1) **భూమి కౌలు విధానం:** ఉత్పత్తిని, ఉత్పాదకతను పెంచడానికి రైతులకున్న సామర్థ్యాన్ని, ఇష్టతను, ఉత్సాహాన్ని బాగా దోపిడి చేసే జమీందారీ/జాగీర్దారీ వ్యవస్థ తగ్గించింది. పంచవర్ష ప్రణాళికా కాలంలో మధ్యవర్తుల తొలగింపు జరిగింది. కానీ పెద్ద భూస్వాములు, కౌలుదార్ల విధానం ఇప్పటికీ ఉంది. వ్యవసాయ ఉత్పాదకత తక్కువగా ఉండటానికి ఇదొక కారణం.

(2) **కమతాల పరిమాణం:** భారతదేశంలో భూకమతాల సగటు పరిమాణం చాలా తక్కువగా ఉంది. 2010–11 లో 85 శాతం భూకమతాల పరిమాణం 2 ఎకరాలకంటే తక్కువగానే ఉంది. కాబట్టి ఇటువంటి కమతాలలో శ్రమ సాంద్రత పద్ధతుల ద్వారానే సాగుచేయాల్సి ఉంటుంది. మెరుగయిన పనిముట్లు, విత్తనాలు మొదలైన వాటితో శాస్త్రీయ సాగు విధానం ఈ కమతాలలో సాధ్యం కాదు. లాభకరం కాని భూకమతాలు ఉండటం. వల్ల కూడా వ్యవసాయ దిగుబడి తక్కువగా ఉంది.

(3) **ఉద్యమిత్వం లేకపోవడం:** వ్యవసాయ రంగంలోని వ్యవసాయ కార్యకలాపాలలో ఉద్యమిత్వం, పోటీతత్వం లేవు. అభివృద్ధి చెందిన అన్నీ దేశాలలో వ్యవసాయ రంగంలో కూడా ఉద్యమిత్వ విధానం ఉంది.

(4) **పెట్టుబడి తక్కువగా ఉండటం:** వ్యవసాయ అవస్థాపనా సౌకర్యాలయిన రోడ్లు, గిడ్డంగులు, శీతల నిల్వ కేంద్రాలు, కోత మరియు ప్రాసెసింగ్ యంత్రాలు మొ॥ వాటిపై ఇప్పటికీ పెట్టుబడి తగినంతగా గ్రామీణ ప్రాంతాలలో లేదు.

**C.** సాంకేతిక కారణాలు

(1) **అల్ప ఉత్పత్తి పద్ధతులు:** భారతీయ రైతులలో ఎక్కువ మంది పురాతన ఉత్పత్తి పద్ధతులను వాడుతున్నారు. ఎరువులను, నూతన అధిక దిగుబడిని ఇచ్చే విత్తనాలను ఉపయోగించడం కూడా పరిమితంగానే ఉంది. ఇప్పటికీ భారతదేశ వ్యవసాయ రంగం సంప్రదాయ పద్ధతులనే వాడుతుంది కాబట్టి ఉత్పాదకత అల్పంగా ఉంది. ఆధునిక ఉత్పాదకాల లభ్యత పరిమితంగా ఉండ

(2) **నీటి పారుదల సౌకర్యాల కొరత:** భారతదేశంలో 2019-20 సం. నాటికి మొత్తం సాగు విస్తీర్ణంలో 45% భూమికి మాత్రమే నీటి పారుదల సౌకర్యంను కల్పించగలిగాం. భారతదేశంలో అల్ప వ్యవసాయ ఉ త్పాదకతకు నీటి పారుదల సౌకర్యాల కొరత ముఖ్యకారణం ఉన్న నీటి పారుదల సౌకర్యాల యాజమాన్యం కూడా ఉండాల్సిన స్థాయిలో లేదు..

(3) **పర్యావరణ క్షీణత :** భూసార క్షీణత, భూగర్భ జలాల క్షీణత లాంటి పర్యావరణ క్షీణత వల్ల కూడా అల్ప వ్యవసాయ దిగుబడి ఉంటుంది. ఎరువులను, తెగుళ్ళ నివారణ మందులను విద్యా విహీనంగా వాడడం, ఇతర కాలుష్యకాలు పర్యావరణం క్షీణించడానికి కారణంగా ఉంటున్నాయి.

**2. వ్యవసాయ మార్కెటింగ్ లో లోపాలు ఏమిటి ? మార్కెటింగ్ లో లోపాలు అదిగమించేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించండి.**

జ. జాతీయ వ్యవసాయ కమీషన్ ప్రకారం "అమ్ముడుపోదగిన వ్యవసాయ సరుకులను ఉత్పత్తి చేయాలనే నిర్ణయం తీసుకోవడంతో ప్రారంభమయి వ్యవస్థలోని మార్కెట్ నిర్మితికి చెందిన అన్ని అంశాలను కలుపుకొని పోయే ప్రక్రియనే వ్యవసాయ మార్కెటింగ్ చెప్పవచ్చు." పంట కోతకు ముందు, తరువాత జరిగే కార్యకలాపాలన్నీ ఇందులోకి వస్తాయి. భారతదేశ వ్యవసాయ మార్కెటింగ్లోని లోపాలు:

1. వ్యవసాయ ఉత్పత్తులను నిలువ చేసుకోవడానికి తగిన గిడ్డంగి సౌకర్యాల కొరత వున్నది.
2. రవాణా సౌకర్యాల కొరత రైతులు వలన వారి ఉత్పత్తిని స్థానిక వర్తకులకు, వడ్డీ వ్యాపారస్తులకు, కమీషన్ ఏజంట్లకు మార్కెట్ ధరల కంటే తక్కువకే అమ్మవలసిన తప్పనిసరి పరిస్థితి ఉంది.
3. మార్కెట్లలోని ధరలకు సంబంధించిన పక్కా సమాచారం రైతులకు లేదు.
4. సరైన గ్రేడింగ్ సౌకర్యం లేకపోవడం వల్ల రైతు తగిన ధరను పొందడం. లేదు.
5. స్థానిక సంతల్లో సరైన తూనికలు, కొలతలు ఉండనందువల్ల రైతులు మోసపోతున్నారు. రైతులు బ్రోకర్ల, వ్యాపారుల మోసాలకు కూడా గురవుతున్నారు.

**ప్రభుత్వ ప్రభుత్వం తీసుకున్న చర్యలు:**

1. **క్రమబద్ధమైన మార్కెట్లు:** వ్యవసాయ మార్కెటింగ్లో ఉన్న అనారోగ్య పరిస్థితులను తొలగించడానికి, రైతులకు లాభదాయకమయ్యే ధరలు అందించి వారి ఆస్తులను కాపాడటానికి వీలుగా క్రమబద్ధ మార్కెట్లు స్థాపనకు ప్రభుత్వం రాష్ట్ర వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ చట్టాన్ని రూపొందించింది. తదనుగుణంగా 1951లో దేశంలో 200 కంటే మించి క్రమబద్ధ మార్కెట్లు నెలకొల్పబడ్డాయి. ప్రస్తుతం మన దేశంలో 7,246 క్రమబద్ధమైన మార్కెట్లు పనిచేస్తున్నాయి. మార్కెట్ వ్యవస్థ అభివృద్ధిలో క్రమబద్ధమైన మార్కెట్లు కీలక పాత్రను పోషిస్తున్నాయి.

2. **శ్రేణీకరణ, ప్రామాణీకరణ:** వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించి శ్రేణీకరణ, ప్రామాణీకరణ సౌకర్యాలను కల్పించనంతవరకు, వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థను మెరుగు పరచడానికి వీలుకాదు. అనేక వ్యవసాయ ఉత్పత్తుల శ్రేణీకరణ, ప్రామాణీకరణ కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది. వ్యవసాయ ఉత్పత్తుల (గ్రేడింగ్, మార్కెటింగ్) చట్టం 1937 ప్రకారం ప్రభుత్వం 14 గ్రేడింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసింది. వస్తువులకున్న మార్కెట్లు మరింత విస్తృతవచడానికి వస్తువులు మెరుగైన ధరలను పొందడానికి వ్యవసాయ మార్కెటింగ్ విభాగం ద్వారా శ్రేణీకరణ చేసిన వస్తువుల పైన AGMARK ను ముద్రిస్తున్నారు.

3. **గిడ్డంగి సౌకర్యాలు:** రైతులు, ముఖ్యంగా చిన్నకారు, సన్నకారు రైతులు వారి వస్తూత్పత్తిని నష్టపోయే ధరలకు అమ్మకుండా ఉండటానికి వీలుగా గ్రామాలు, పట్టణాల్లో గిడ్డంగి సౌకర్యాలు స్థాపించబడ్డాయి. వ్యవసాయ ఉత్పత్తులను నిలువ చేయడానికి 1957 లో కేంద్ర గిడ్డంగి కార్పోరేషన్ (CWC) స్థాపించబడింది. ఇదే లక్ష్యంతో వివిధ రాష్ట్రాల్లో రాష్ట్ర గిడ్డంగి కార్పోరేషన్లను (SWC) ఏర్పాటు చేయడమైంది. ఇంతేగాక జాతీయ స్థాయిలో భారత ఆహార సంస్థ (FCI) స్థాపించబడింది.

4. **మార్కెట్ సమాచారం :** వివిధ మార్కెట్లలో వ్యవసాయ వస్తువులకు ఉన్న ధరల సమాచారాన్ని రైతులకు చేరవేసేందుకు ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. ఆకాశవాణి ప్రసారాల ద్వారా ఈ ధరలకు సంబంధించిన సమాచారాన్ని ప్రతి రోజు రైతులకు చేరవేస్తోంది. ఆకాశవాణి, దూరదర్శన్లు ప్రత్యేక ప్రోగ్రామ్స్ ప్రతి వారం మార్కెట్ ధరల తీరుపై సమీక్షలు నిర్వహిస్తున్నాయి. అట్లాగే సంభాషణలను (talks) నిర్వహిస్తున్నాయి. కిసాన్ కాల్ సెంటర్ (కెసిసి) టోల్ ఫ్రీ నంబరు 1800-180-1551 ఏర్పాటు చేసి దీని ద్వారా రైతులకవసరమయిన అన్నీ అంశాలలో సహాయాన్ని అందిస్తున్నారు.

5. **మద్దతు ధరలు :** వ్యవసాయ మార్కెటింగ్ లో రైతులు లాభదాయకమైన ధరలు పొందడానికి వీలుగా ప్రభుత్వం వివిధ వ్యవసాయ వస్తువులకు సంబంధించి "కనీస మద్దతు ధరల" (minimum support prices)ను, సేకరణ ధరలను ఎప్పటికప్పుడు ప్రకటిస్తుంది. వ్యవసాయ వ్యయాలు, ధరల కమీషన్ (Commission for Agricultural Costs and Prices - CACP) సిఫారసుల మేరకు ప్రభుత్వం ఈ ధరలను నిర్ణయిస్తుంది.

6. **ఇతర చర్యలు :**

   (i) రోడ్లు సమాచార సంబంధాలను పెంచడం – అన్ని పల్లెలకు వీటిని అనుసంధానం చేయడం.

   (ii) బ్యాంకులతోనూ విత్త సంస్థలతోనూ అనుసంధానం చేయడం.

   (iii) ఫోన్లు, ఇంటర్నెట్ కేబుల్ వగైరా ఎలక్ట్రానిక్ సదుపాయాలను అనుసంధానం చేయడం.

   (iv) క్రమబద్ధమైన మార్కెట్ల బయట వ్యవసాయ వస్తువుల అమ్మకాలను నిషేధించడం,

   (v) రవాణా ఖర్చులను తగ్గించడం.

   (vi) రైతు బజార్లను ప్రోత్సహించడం.

   (vii) మార్కెట్లలో ప్రమాణీకరించిన తూనికలు, కొలతలు ఉపయోగించే విధంగా చర్యలు చేపట్టడం.

   (viii) గ్రామాలు, గ్రామీణ ప్రాంతాల్లో గిడ్డంగి సౌకర్యాలను అభివృద్ధి పర్చడం.

అధ్యాయం **6**

# పారిశ్రామిక రంగం

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. సంగ్రహణ పరిశ్రమ**

జ. భూమి, వాయువు లేదా నీటి నుంచి వస్తువులను వెలికి తీసే పనిని 'సంగ్రహణ పరిశ్రమ' చేస్తుంది. ఈ వస్తువులు ముడిపదార్థాల రూపంలో ఉంటాయి. వీటిని తయారీ రంగంలో, వినియోగ వస్తువులను ఉత్పత్తి చేసే నిర్మాణ పరిశ్రమలో అంతిమ వస్తువుల ఉత్పత్తికి వాడతారు. గనుల పరిశ్రమ, బొగ్గు, ఖనిజాలు, ఆయిల్ పరిశ్రమ, ఇనుప ఖనిజం, అడవుల నుంచి వెలికి తీసే కలప, రబ్బరు మొదలైనవి.

**2. ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాలు**

జ. ప్రభుత్వ రంగ సంస్థలు ప్రభుత్వ యాజమాన్యంలో నిర్వహించే మరియు నియంత్రించే సంస్థలు. ఉదాహరణకు, ఎయిర్ ఇండియా లిమిటెడ్, ఒఎన్జిసి, హెచ్ఎసిఎల్, బెల్, బిఎస్ఎన్ఎల్, కోల్ ఇండియా లిమిటెడ్,

**ప్రైవేట్ రంగ సంస్థలు:** ఇవి ప్రైవేట్ వ్యక్తులు లేదా సంస్థల యాజమాన్యంలో నిర్వహించే మరియు నియంత్రించబడే సంస్థలు. ఉదాహరణకు, రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్

**3. పారిశ్రామిక వెనుకబాటుతనం**

జ. పారిశ్రామిక వెనుకబాటుతనం ఆర్థిక వెనుకబాటుతనానికి దారితీస్తుంది. పర్యవసానంగా ప్రజల జీవన నాణ్యత తక్కువగా ఉండి పేదరికం స్థాయి చాలా ఎక్కువగా ఉంటుంది. దేశంలో పారిశ్రామికంగా వెనుకబడిన ప్రాంతాల గుర్తింపు కోసం పాండే కమిటీని 1968 లో ఏర్పాటు చేశారు.

**4. భారత దేశంలో తయారు చేయుట (Make In India)**

జ. మేక్ ఇన్ ఇండియా భారతీయ ఆర్థిక పరిస్థితులను మెరుగుపరిచే కార్యక్రమం. ఈ కార్య క్రమం విదేశీ సంస్థలు మాత్రమే కాకుండా, దేశీయ కంపెనీలు తమ ప్లాంట్లను భారతదేశంలోనే ఏర్పాటు చేయమని ప్రోత్సహిస్తుంది.

**5. సరళీకరణ**

జ. పారిశ్రామిక రంగంపై అనవసరమైన నియంత్రణలు మరియు నిబంధనలను తొలగించడానికి కొత్త ఆర్థిక విధానం సరళీకరణ ప్రవేశపెట్టింది. సరళీకరణ అనేది వాణిజ్యం మరియు పరిశ్రమలపై పరిమితులను తొలగించడాన్ని సూచిస్తుంది. సరళీకరణ ప్రధాన లక్ష్యం అనవసరమైన బ్యూరోక్రాటిక్ నియంత్రణల నుండి పారిశ్రామిక రంగాన్ని విడదీయడం.

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. భారదేశంలో నోట్ల రద్దు గురించి వ్రాయుము.**

జ. నోట్ల రద్దు (డీమోనిటైజేషన్) అంటే దేశ కేంద్ర బ్యాంకు (రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) కొన్ని పాత కరెన్సీ కోట్లను అధికారిక చెల్లింపు నుండి ఉపసంహరించుకుంటుంది. నవంబర్ 8, 2016న, కేంద్ర ప్రభుత్వం ప్రస్తుత ఆర్థిక విలువ కలిగిన కరెన్సీని రూ. 500 మరియు రూ. 1000) చట్టపరమైన కరెన్సీగా నిలిపివేస్తునట్లు ప్రకటించింది. వల్లధనంతో పోరాడటానికి మరియు అవినీతిని అంతం చేయడానికి ఇది ప్రభుత్వ అతిపెద్ద సంస్కరణ అని పేర్కొవడం జరిగింది.

**భారత ప్రభుత్వం తీసుకున్న చర్యలు:**

1. ప్రభుత్వం కొత్తగా రూ.500, రూ.2000 నోట్లను ప్రవేశపెట్టి, తక్కువ నగదు ఆర్థిక వ్యవస్థ వైపు వెళ్లాలని ప్రజలను కోరారు.
2. భారతదేశంలో డిజిటల్ డబ్బును ప్రోత్సహించడం.
3. ఆర్థిక కార్యకలాపాలలో అసాంఘిక శక్తులను నిర్మూలించడం.
3. దేశంలో ఆర్థిక స్థిరత్వన్ని సాధించడం.

**2. భారతదేశంలో వస్తు సేవల పన్నును ఎందుకు ప్రవేశ పెట్టారు ? భారత ఆర్థిక వ్యవస్థలో దాని ప్రభావాన్ని తెల్పుము.**

జ. వస్తు సేవల పన్ను (జిఎస్టి) అనేది పరోక్ష పన్ను. ఇది భారతదేశంలో అనేక పరోక్ష పన్నులను భర్తీ చేసింది. జీఎస్టీ చట్టం పార్లమెంటులో 29 మార్చి 2017 న ఆమోదించబడింది. ఈ చట్టం జూలై 1, 2017 నుండి అమల్లోకి వచ్చింది. ఇది ప్రతి విలువ ఆధారంగా విధించబడుతుంది.

**భారత ఆర్థిక వ్యవస్థపై GST ప్రభావం క్రింద వివరించబడింది:**

1. GST ఉత్పత్తిదారులపై పన్ను భారాన్ని తగ్గిస్తుంది మరియు ఎక్కువ ఉత్పత్తి ద్వారా వృద్ధిని పెంచుతుంది.
2. ఒకే పన్ను విధానం దేశమంతటా వర్తిస్తుంది.
3. వ్యవస్థలో మరింత పారదర్శకత ఉంటుంది.
4. ప్రభుత్వ ఆదాయం పెరగడానికి GST దోహదపడుతుంది.
5. GST ఎగుమతులకు వర్తించే కస్టమ్ సుంకాలను తొలగిస్తుంది.
6. చెక్ పోస్టులు మరియు టోల్ ప్లాజాలు వంటి వివిధ పన్ను అడ్డంకులు రవాణా చేసే నిల్వ చేయలేని వస్తువుల వృథా అవడానికి దారితీస్తాయి. ఒకే పన్ను విధానం ఈ భారాన్ని తొలగిస్తుంది.
7. ఎక్కువ మంది విక్రేతలు మరియు సరఫరాదారులను పన్ను పరిధిలోకి ఇది తీసుకువస్తుంది.

**3. చిన్న తరహా పరిశ్రమల సమస్యలను పరిష్కరించే చర్యలను సూచించండి.**

జ. భారతదేశ ఆర్థికాభివృద్ధిలో చిన్న తరహా పారిశ్రామిక యూనిట్లు ప్రధానమైన పాత్రను పోషిస్తున్నాయి. వాటి ఉత్పత్తి, ఉద్యోగిత మరియు ఎగుమతుల విలువ అత్యంత అభిలషణీయం. ఇంతటి ప్రాధాన్యత వున్న ఈ పరిశ్రమలు

అనేక సమస్యలను ఎదుర్కొంటున్నాయి. చిన్న తరహా పరిశ్రమల సమస్యలను పరిష్కరించడానికి కింది పేర్కొన్న ముఖ్యమైన చర్యలను ఇప్పుడు మనం చర్చిద్దాం.

1. **పరపతి సదుపాయాలు:** చిన్న తరహా, కుటీర పరిశ్రమలకు తక్కువ వడ్డీ రేటుతో ప్రభుత్వం పరపతిని అందించాలి. ఈ పరిశ్రమల అభివృద్ధికి వాణిజ్య బ్యాంకులు కూడా రుణాలు సమకూర్చాలి.
2. **పారిశ్రామిక క్షేత్రాలు:** చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహించడానికి కొన్ని ప్రాంతాలలో రోడ్లు, బ్యాంకింగ్,మార్కెటింగ్, రవాణా వంటి వివిధ సదుపాయాలను కల్పిస్తూ దేశంలోని వివిధ నగరాలలో ప్రభుత్వం చాలా సంఖ్యలో పారిశ్రామిక క్షేత్రాలను స్థాపించడమేకాక, ఇతర అవస్థాపనా సౌకర్యాలను కలగచేయాలి.
3. **పరీక్ష చేసే ప్రయోగశాలలు:** కుటీర పరిశ్రమల ఉత్పత్తులు సూచించబడిన ప్రమాణాలను కొనసాగించడానికి ప్రభుత్వం వాటిని పరీక్ష చేసే ప్రయోగ శాలలను అభివృద్ధి చేయాలి, మరికొన్నింటిని స్థాపించాలి.
4. **ఆకృతి లేదా నమూనాల (డిజైన్ల) సప్లయ్:** కుటీర పరిశ్రమ నాణ్యతను మెరుగు పరచడానికి ఉత్పత్తి దారులకు ప్రభుత్వం నూతన నమూనాలను, ఆకృతులను సమకూర్చింది. ఈ దిశగా ప్రపంచీకరణ నేపథ్యంలో ఇతర ప్రోత్సాహకాలను ప్రభుత్వం కల్పించాలి..
5. **ప్రచారం :** కుటీర పరిశ్రమల ఉత్పత్తి అమ్మకాలను పెంచడానికి దేశం లోపల మరియు వెలుపల ప్రభుత్వం ప్రదర్శనా కేంద్రాలను, షోరూంలను స్థాపించాలి.
6. **ముడి పదార్థాల సదుపాయం:** కుటీర పరిశ్రమలను ప్రోత్సహించడానికి, వాటికి కావలసిన ముడి పదార్థాలను ప్రభుత్వం విదేశాల నుంచి దిగుమతి చేసుకొని వాటిని తక్కువ ధరలకు కుటీర పరిశ్రమలకు సమకూర్చాలి.
7. **కుటీర పరిశ్రమ వస్తువుల కొనుగోలు:** ప్రభుత్వం కుటీర పరిశ్రమలు ఉత్పత్తి చేసిన అంతిమ వస్తువులను కొనుగోలు చేసి వాటిని షోరూంలలో అమ్మాలి. ప్రభుత్వం కుటీర పరిశ్రమల వస్తువులకు డిమాండు సృష్టించడానికి దేశం లోపల, దేశం వెలుపల ప్రదర్శనా కేంద్రాలను షో రూంలను స్థాపించాలి.
8. **విదేశీ పోటీ నుంచి రక్షణ:** దిగుమతులపై అధిక సుంకాలను విధించడం ద్వారా దేశీయ పరిశ్రమలకు ప్రభుత్వం రక్షణను కల్పించింది. ఇంకా పరిశ్రమలకు రక్షణ కల్పించవలసిన అవసరం ఉంది. స్మగ్లింగ్ను కూడా నియంత్రించవలసిన అవసరం ఉంది.
9. **శిక్షణా సంస్థలను స్థాపించడం:** కుటీర మరియు చిన్న తరహా పరిశ్రమలకు అర్హత కలిగిన శ్రామికులను సమకూర్చడానికి ప్రభుత్వం పారిశ్రామిక, ఒకేషనల్, వాణిజ్య, పాలిటెక్నిక్ వంటి వివిధ సంస్థలను ఇంకా స్థాపించాలి.
10. **చేతి వృత్తుల కేంద్రాలు:** చేతి వృత్తుల వస్తువులను ప్రోత్సహించడానికి చేతి వృత్తుల అభివృద్ధి కేంద్రాలను స్థాపించాలి.

## దీర్ఘ సమాధాన ప్రశ్నలు (10 మార్కులు)

**1. పారిశ్రామిక విధాన తీర్మానం, 1991, విమర్శనాత్మకంగా పరిశీలించండి.**

జ. ఈ పారిశ్రామిక విధాన తీర్మానాన్ని “LPG Model” అని కూడా పిలుస్తారు, జూన్ 1991లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ప్రధాన మంత్రి PV. నరసింహ రావు గారు ఆర్థిక వ్యవస్థలో అనేక సంస్కరణలను ప్రవేశపెట్టారు. ఈ తీర్మానం రెండు దఫాలుగా ప్రకటించడం జరిగింది. మెదటి దఫా జూలై 24, 1991న ప్రకటించి భారీ పరిశ్రమలకు ప్రాధాన్యత ఇచ్చింది. రెండవ దఫా  ఆగష్టు 6, 1991 న ప్రకటించి చిన్న

పరిశ్రమలకు పరధాన్యత ఇచ్చింది. ఈ నూతన విధానం పారిశ్రామిక ఆర్థిక వ్యవస్థను బాగా సులభతరం చేసింది. ఉద్యోగ అవకాశాలను కల్పించడం, విదేశీ సంస్థల పోటీని తట్టుకోవడం అనేవి ఈ నూతన విధానం యొక్క ప్రధాన లక్ష్యాలు, ఈ లక్ష్యాలను సాధించటానికి నూతన పారిశ్రామిక విధానంలో ప్రభుత్వం అనేక అంశాలను ప్రకటించింది. అవి ఏవనగా:

1. **పారిశ్రామిక లైసెన్సింగ్ పద్ధతిని తొలగించడం :** ఆర్థిక వ్యవస్థను సరళీకరణ వైపు నడిపించడానికి నూతన పారిశ్రామిక విధానం రక్షణ, వ్యూహాత్మక, సాంఘిక కారణాలు గల కొన్ని పరిశ్రమలను తప్ప, అన్ని పారిశ్రామిక లైసెన్స్ ను తొలగించింది. 1999 ఫిబ్రవరిలో చేసిన చట్ట సవరణ ప్రకారం ప్రస్తుతం ఆరు పరిశ్రమలకు మాత్రమే లైసెన్సు తప్పనిసరిగా ఉండాలి. అవి: అల్కహాల్, సిగరెట్లు, హానికరమైన రసాయానాలు, మత్తు పదార్థాలు, ఫార్మాసూటికల్స్, ఎలక్ట్రానిక్స్, ఎరోస్పేస్, రక్షణకు అవసరమైన పరికరాలు, పారిశ్రామిక పేలుడు. పదార్థాలు మొదలైనవి.

2. **ప్రభుత్వ రంగ పాత్రను నిర్వీర్యం చేయడం:** 1956 నుంచి ప్రభుత్వ రంగంలో 17 పరిశ్రమలు ఉండేవి. ఈ సంఖ్య 3కు తగ్గించబడింది. అవి: (i) ఆయుధాలు, ఆయుధ సామాగ్రి, రక్షణకు సంబంధించిన పరికరాలు, (i) అణుశక్తి, (ii) రైలు రవాణా మొదలైనవి.

3. **MRTP Act:** చట్టాన్ని సవరించారు: దీని ప్రకారం MRTP కంపెనీల ఆస్తుల పరిమితిని ఎత్తివేశారు. తక్కువ సాంకేతిక పరిజ్ఞానంతో నడిచే ప్రభుత్వ రంగ సంస్థలు, చిన్న తరహా సంస్థలు, వ్యూహాత్మకం కాని ప్రదేశాలలో ప్రస్తుతం పనిచేసే సంస్థలను ప్రభుత్వం పునఃసమీక్షిస్తుందని నూతన పారిశ్రామిక విధానం తెలియజేసింది. రుగ్మత సంస్థల పునరావాసం, పునర్నిర్మాణం కోసం పారిశ్రామిక, విత్త పునర్నిర్మాణ బోర్డును సలహా కోసం సంప్రదించాలని ప్రభుత్వం కోరింది. ప్రభుత్వ రంగంలో మిగిలిన సంస్థలకు అవగాహన పత్రం ద్వారా నిర్వాహణలో అధిక స్వేచ్ఛను ఇవ్వడం జరిగింది.

4. **విదేశీ పెట్టుబడి ప్రవేశానికి, సాంకేతిక పరిజ్ఞాన ప్రవేశానికి స్వేచ్ఛ:** మేలైన సాంకేతిక పరిజ్ఞానం కోసం, ఆధునికీకరణ కోసం ఎగుమతులను, అంతర్జాతీయ ప్రమాణాలతో వస్తు సేవలను సమకుర్చడానికి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి ప్రవాహాన్ని పెంచడానికి ప్రభుత్వం నిర్ణయించింది. అందుకని దేశీయ కృషికి అనుబంధంగా ముఖ్యంగా అవస్థాపన సౌకర్యాల రంగంలో విదేశీ పెట్టుబడిని ప్రోత్సహించాలని ఈ విధానం ద్వారా ప్రభుత్వం తెలియజేసింది.

5. **పారిశ్రామిక స్థల నిర్ణయ విధానాన్ని సరళీకరించడం:** ఒక మిలియన్ జనాభా కంటే ఎక్కువగా ఉన్న నగరాలను మినహాయిస్తే, లైసెన్సు తప్పనిసరిగా తీసుకోవాలనే నిబంధనను మినహాయిస్తే పరిశ్రమలను స్థాపించడానికి కేంద్రం నుంచి ఎటువంటి పారిశ్రామిక అనుమతి తీసుకోనవసరం లేదని నూతన పారిశ్రామిక విధాన తీర్మానం తెలియజేసింది.

**1991 నూతన పారిశ్రామిక విధానంపై విమర్శనాత్మక విశ్లేషణ.**

భారతదేశ ఆర్థిక వ్యవస్థ పైన, సమాజం పైన 1991 విధానం అధిక ప్రభావం కలిగి ఉంది. దీనిలో అనుకూల, ప్రతికూల ప్రభావాలు ఉన్నాయి. వాటిని కింది విధంగా సంక్షిప్తీకరించవచ్చు.

1. **అనుకూల ప్రభావం**

(i) ప్రస్తుతం సృజనాత్మకత మరియు నవకల్పనలు తప్పనిసరి అయ్యాయి. పరిశోధన మరియు అభివృద్ధిపై

నిరంతరంగా శ్రద్ధ వహించడంతో పరిజ్ఞానం పెరుగుతుంది. వస్తువుల రూపకల్పనలో సృజనాత్మకతను తీసుకురావడానికి పరిశోధన, అభివృద్ధిపై పరిశ్రమలు తమ దృష్టిని కేంద్రీకరించడం.

(ii) 1991 విధానం తరవాత నాణ్యత అంశానికి చాలా గుర్తింపు ఉంది. వస్తువుల తయారీ నుంచి అవి వినియోగదారుడికి చేరే వరకు అన్ని స్థాయిల్లోను మొత్తం నాణ్యతను కొనసాగించడంపై దృష్టి కేంద్రీకరించడం,

(iii)నూతన పారిశ్రామిక విధానం ప్రకారం రవాణా, బ్యాంకింగ్, సమాచారం మొదలైన అవస్థాపన సౌకర్యాల వృద్ధిని విస్తరించడం.

(iv) విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి ఖాతాలో విదేశీ మూలధనం స్వేచ్ఛగా ప్రవహించడం.

(v) బహుళ జాతీయ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు పెరగడం.

(vi) జీవన ప్రమాణ స్థాయిలో పెరుగుదల పై దృష్టి కేంద్రీకరించడం.

(vii) మెరుగైనా సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసరించడం.

2. **ప్రతికూల ప్రభావం**

(i) దేశీయ పరిశ్రమలకు పోటీ ఏర్పడడం.

(ii) కార్మిక సంఘాల నుంచి వ్యతిరేకత రావడం.

(iii) నిరుద్యోగం ఏర్పడడం,

(iv) బహుళ జాతీయ సంస్థలు దేశంలోని అంతర్గత సహజ వనరులను విచక్షణా రహితంగా ఉపయోగించడం.

(v) ఉత్పత్తి నిర్మాణంలో ఆటంకాలు ఏర్పడడం.

**2. భారత ఆర్థిక వ్యవస్థలో చిన్న తరహా పరిశ్రమ పాత్రను వివరించండి.**

జ. భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశంలో పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పన, గ్రామీణాభివృద్ధి మరియు ప్రాంతీయాభివృద్ధిని సాధించడంలోనూ, వివిధ రకాలైన అభివృద్ధి కార్యకలాపాలను వృద్ధి చేయడంలోనూ చిన్న తరహా పరిశ్రమల ప్రాధాన్యత, పాత్ర చాలా గుర్తించదగింది. తయారీ రంగంలో ఉత్పత్తి చేయబడిన మొత్తం ఉత్పత్తిలో దాదాపు 40 శాతం ఈ రంగం సమకూరుస్తోంది. పెద్ద తరహా రంగంతో పోలిస్తే చిన్న తరహా రంగం 5 రెట్లు ఎక్కువ ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నది. భారతదేశ ఆర్థిక వ్యవస్థ పురోగతిలో చిన్న తరహా పరిశ్రమలు ప్రధాన పాత్రను పోషిస్తున్నాయి.

**భారతదేశంలో చిన్న తరహా పరిశ్రమల ప్రాధాన్యత:**

1. **చిన్న తరహా పరిశ్రమలు ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తాయి:** భారత ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొనే ప్రధాన సమస్య ఆధిక జనాభా ఒత్తిడి మరియు వారికి పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలు కల్పించడం. ఈ సమస్యను చాలా వరకు చిన్న తరహా పరిశ్రమలు తీర్చగలుగుతాయి. ఎందుకంటే చిన్న తరహా శ్రమ సాంద్రమైన లక్షణాన్ని కలిగి ఉంటాయి. ఉద్యోగాల సృష్టికి శక్తివంతమైన పరికరంగా చిన్న తరహా పరిశ్రమలను ఘంటాపథంగా చెప్పుకోవచ్చు.

2. **వనరుల గమనశీలతను, వ్యవస్థాపనా, నైపుణ్యాన్ని పెంచుతుంది:** చిన్న తరహా పరిశ్రమలు పెద్ద మొత్తంలో పొదుపులను సమీకరించవచ్చు. గ్రామీణ మరియు పాక్షిక పట్టణ ప్రాంతాల నుంచి పెద్ద తరహా సంస్థలతో సంబంధం లేకుండా నైపుణ్యాన్ని తీసుకువచ్చి ఉత్పాదక కార్యలపాల కోసం పొదుపును చిన్న తరహా పరిశ్రమలలో

పెట్టుబడిగా పెడతాయి. దేశం సాంఘిక శ్రేయస్సును గతంలో పట్టించుకోకుండా ఉన్న నైపుణ్యాలు, నిద్రించే నైపుణ్యాలను చిన్న వ్యవస్థాపకులు వెలికి తీసి పెంచుతారు. ఈ విధంగా పెద్ద పరిమాణంలో వనరులను చిన్న తరహా పరిశ్రమలు ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి కోసం తరలిస్తాయి.

3. **ఆదాయాన్ని సమానంగా పంపిణీ చేయడంలో తోడ్పాటు:** సంఘటిత రంగంలో ఆదాయ సంపదల పంపిణీలో తీవ్ర అసమానతలు ఉండే లక్షణం గల భారతీయ సమాజంలో చిన్న తరహా పరిశ్రమలు ఆదాయ పంపిణీలో సమానతను తీసుకువస్తాయి. పెద్ద తరహా పరిశ్రమలతో పోల్చినప్పుడు ఎక్కువ ఉద్యోగ అవకాశాలను ఇవ్వగల చిన్న తరహా పరిశ్రమలు ఎక్కువగా విస్తరించడం వల్ల ఇది సాధ్యమయింది.

4. **అన్ని ప్రాంతాలకు పరిశ్రమల విస్తరణ:** గ్రామీణ మరియు పాక్షిక పట్టణ ప్రాంతాల నుంచి ప్రజలు ఉద్యోగాల కోసం లేదా ఉన్నత జీవనం కోసం బాగా అభివృద్ధి చెందిన ప్రాంతాలకు వలసపోతూ ఉంటారు.. అప్పుడు నగరాలలోకి ప్రజల వలస వల్ల జనాభా ఒత్తిడి పెరగడం, కాలుష్యం, మురికివాడలు సృష్టించబడటం. మొదలైన చెడు ప్రభావాలకు దారితీస్తుంది. భారత ఆర్థిక వ్యవస్థలో ఉన్న ఈ సమస్యను చిన్న తరహా పరిశ్రమలు – స్థానిక వనరులను ఉపయోగించడం ద్వారా మరియు దేశంలోని వివిధ భాగాలకు పరిశ్రమలను విడగొట్టడం. ద్వారా, విస్తరించడం ద్వారా ప్రాంతీయ సమానాభివృద్ధిని సాధిస్తాయి.

5. **సాంకేతిక పరిజ్ఞానాభివృద్ధి చేయడానికి అవకాశాలను సమకూరుస్తుంది:** చిన్న తరహా పరిశ్రమలకు నవ కల్పనలను సృష్టించడంలో అద్భుతమైన సామర్థ్యం ఉంది. అవి సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడానికి తగినన్ని అవకాశాలను కల్పిస్తాయి. ఇవి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఒక ప్రాంతం నుంచి వేరొక ప్రాంతానికి బదిలీ చేసే సదుపాయాలను కల్పిస్తాయి. దీని ఫలితంగా, ఆర్థిక వ్యవస్థ మెరుగైన సాంకేతిక పరిజ్ఞానం వలన వచ్చే ఫలితాలను అనుభవించగలుగుతుంది.

6. **దేశీయ వ్యవస్థాపన, నిర్వహణా సామర్థ్యాలను ఉపయోగించుకోగలుగుతుంది:** ఆర్థికాభివృద్ధికి ముందు దశలలో స్వదేశీ వ్యవస్థాపకుల ప్రతిభను, ఉద్యమిత్వాన్ని ఉపయోగించటం పరిమితంగా ఉండేది. కాని చిన్న తరహా పరిశ్రమలు దేశీయ వ్యవస్థాపకుల మరియు నిర్మాహకుల సామర్థ్యాలను బాగా ఉపయోగించుకుంటున్నాయి. ఉద్యమిత్వం గల వ్యవస్థాపకుల కోసం ఉత్పాదక మార్కెట్లను సమకూరుస్తున్నాయి. ఇంకా అవి వ్యవస్థాపకుల ప్రతిభకు పట్టం కడుతున్నాయి, మరియు నూతన ప్రాజెక్టుల కోసం నలుమూలల వెదుకుతున్నాయి.

7. **ఎగుమతుల ప్రోత్సాహం:** చాలా కాలం నుంచి ఎగుమతులు పెరుగుదలలో చారిత్రాత్మక వృద్ధిని చిన్న తరహా పరిశ్రమలు నమోదు చేశాయి. ఈ విధంగా అవి దేశ విదేశీ మారక నిల్వలను పెంచడంలో సహాయం చేస్తూ, దేశ విదేశీ వ్యాపార చెల్లింపుల శేషంపై ఒత్తిడిని తగ్గిస్తున్నాయి.

8. **పెద్ద తరహా పరిశ్రమల వృద్ధికి మద్దతు:** పెద్ద పరిశ్రమలు, ప్రాజెక్టులకు సహాయం చేయడంలో చిన్న తరహా పరిశ్రమలు ప్రధాన పాత్రను పోషిస్తున్నాయి. అందువల్ల అవి అభివృద్ధి ప్రణాళికా కార్యక్రమానికి సమయానుకూలంగా హాజరుకాగలవు. అవి పెద్ద తరహా పరిశ్రమలకు కావలసిన పరికరాలు, విడి భాగాలు, మరియు సగం తయారైన వస్తువులను సమకూర్చటం ద్వారా వాటి అభివృద్ధికి మద్దతునిస్తున్నాయి. వాస్తవానికి, పెద్ద తరహా పరిశ్రమలు జీవితంలో చిన్న తరహా పరిశ్రమలు వాయు నాళాలు వంటివి.

9. **మంచి పారిశ్రామిక సంబంధాలు కొనసాగింపు:** యజమానులకు, శ్రామికులకు మధ్య మంచి పారిశ్రామిక సంబంధాలు ఉండటం వల్ల శ్రామికుల సామర్థ్యం పెరగడానికి మరియు పారిశ్రామిక వివాదాలు తక్కువగా

ఉండటానికి అవకాశం ఏర్పడుతుంది. ఉత్పత్తి నష్టపోవటం, శ్రామికులు గైరు హాజరు, సమ్మెలు, లాకౌట్లు ఈ పరిశ్రమలలో చాలా తక్కువగా ఉంటాయి.

దేశ ఆర్థిక వృద్ధికి, ఆర్థికాభివృద్ధికి చిన్న తరహా పారిశ్రామిక యూనిట్లు ప్రధానమైన పాత్రను పోషిస్తున్నాయి. వాటి ఉత్పత్తి, ఉద్యోగిత మరియు ఎగుమతుల విలువ అత్యంత అభిలషణీయం. తయారీ రంగంలో జరిగిన మొత్తం ఉత్పత్తిలో చిన్న తరహా పరిశ్రమల వాటా 35 శాతం. మొత్తం పారిశ్రామిక ఉద్యోగితలో చిన్న తరహా పరిశ్రమలు సుమారు 80 శాతం ఉన్నాయి. దేశం చేసే ఎగుమతులలో 40 శాతం ఎగుమతులను చిన్న తరహా పరిశ్రమలు చేస్తున్నాయి.

**3. భారతదేశంలో చిన్న తరహా పరిశ్రమల సమస్యలను పరిశీలించండి.**

జ. భారతదేశ ఆర్థికాభివృద్ధిలో చిన్న తరహా పారిశ్రామిక యూనిట్లు ప్రధానమైన పాత్రను పోషిస్తున్నాయి. వాటి ఉత్పత్తి, ఉద్యోగిత మరియు ఎగుమతుల విలువ అత్యంత అభిలషణీయం. ఇంతటి ప్రాధాన్యత వున్న ఈ పరిశ్రమలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నాయి. వాటిని ఈ క్రింద వివరించడం జరిగింది.

1. **విత్తం:** చిన్న తరహా పరిశ్రమల ముందున్న ప్రధాన సమస్య విత్తం. ఏ సంస్థకైనా విత్తం అనేది రక్తనాళం వంటిది. తగినన్ని నిధులు లేకపోతే ఏ సంస్థ సక్రమంగా పనిచేయలేదు. మూలధనం కొరత, పరపతి సదుపాయాలు తక్కువగా అందుబాటులో ఉండటం అనేవి ఈ సమస్యకు ప్రధాన కారణాలు
2. **ముడి పదార్థాలు:** చిన్న తరహా పరిశ్రమలు సాధారణంగా వాటి ముడిపదార్థాల అవసరాలను తీర్చుకోవడానికి స్థానికంగా లభ్యమయ్యే వనరులను ఉపయోగించుకుంటాయి. ఈ సంస్థలు తగినంతగా నాణ్యతలేని ముడి పదార్థాలు, ముడి పదార్థాల సరఫరా నిరంతరంగా లభ్యం కాకపోవటం వంటి అనేక సమస్యలను చిన్న -తరహా పరిశ్రమలు ఎదుర్కొంటున్నాయి. ఈ కారణాలన్నీ ఆ సంస్థల పనితీరుపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నాయి.
3. **నిరుపయోగ సామర్థ్యం:** చిన్నతర 'పరిశ్రమలు అందుబాటులో ఉండే సామర్థ్యంలో దాదాపు 40 నుంచి 50 శాతం తక్కువగా ఉపయోగించుకుంటున్నాయి. దానికి కారణం విద్యుచ్ఛక్తి అందుబాటులో లేకపోవడం, ముడిపదార్థాల కొరతకు తోడు నిధులు తక్కువగా ఉండటం మొదలైనవి. పెద్ద తరహా పరిశ్రమలు వాటికి ప్రత్యర్థులుగా ఉంటున్నాయి. కాబట్టి చిన్న తరహా పరిశ్రమలు ఈ సమస్యలన్నింటి నుంచి బయట పడలేకపోతున్నాయి.
4. **సాంకేతిక పరిజ్ఞానం:** చిన్న తరహా వ్యవస్థాపకులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిగా ఉపయోగించుకోలేకపోతున్నారు. ఇంకా వారి సంస్థ, యంత్రాలను ఆధునీకీకరణ చేసుకోవడానికి తగినన్ని వనరులు వారి దగ్గర లేవు. వారు పాత ఉత్పత్తి పద్ధతులను అనుసరించడం వల్ల తక్కువ నాణ్యతగల వస్తువులను తక్కువ పరిమాణంలో ఎక్కువ ఉత్పత్తి వ్యయాలకు ఉత్పత్తి చేయడం అనే సమస్యలను ఎదుర్కొంటున్నారు. మంచి ఆధునిక యంత్రాలు గల పెద్ద తరహా సంస్థల ప్రత్యర్థులతో పోటీ చేసే పరిస్థితులలో అవి లేవు..
5. **మార్కెటింగ్:** చిన్న తరహా పరిశ్రమలు మార్కెటింగ్ సమస్యలను కూడా ఎదుర్కొంటున్నాయి. చిన్న తరహా పరిశ్రమలు ఉత్పత్తి చేసే వస్తువులకు ఉండే పోటీ వినియోగదారుల అభిరుచులు, ఇష్టాలు, అయిష్టాలు ప్రస్తుతం ఉన్న ఫ్యాషన్ల గురించి ఈ పరిశ్రమలకు సమాచారం తెలియడం లేదు. ఫలితంగా అవి మార్కెట్ అవసరాలను బట్టి వస్తువులను ఉత్పత్తి చేయలేకపోతున్నాయి. ఈ పరిశ్రమలు అత్యల్ప నాణ్యత గల వస్తువులను అధిక వ్యయాలకు

ఉత్పత్తి చేస్తున్నాయి. అందుకని, అన్ని హంగులు గల పెద్ద తరహా పరిశ్రమలతో పోటీలో ప్రయోజనాలను పొందే స్థితిలో చిన్న తరహా పరిశ్రమలు లేవు,

6. **అవస్థాపనా సౌకర్యాలు :** చిన్న తరహా పరిశ్రమల పై అవస్థాపనా వసతులు ప్రతికూల ప్రభావాలను చూపుతున్నాయి. వెనుకబడిన ప్రాంతాలలో రవాణా సమాచారం. విద్యుచ్ఛక్తి, ఇతర సదుపాయాలు తగినంతగా లేవు. అసంపూర్ణం గాను, తగిన విధంగాను లేని రవాణా మరియు సమాచార వ్యవస్థ వల్ల వివిధ యూనిట్లు పని చేయడం చాలా కష్టం అవుతోంది. ఈ ప్రాంతాలలో పని చేస్తున్న వివిధ ఉత్పాదక సంస్థల ఉత్పత్తి ప్రణాళికలు, పరిమాణం, నాణ్యతలపై ఈ కారకాలన్నీ ప్రతికూల ప్రభావాలను చూపుతున్నాయి. ఈ విధంగా వాటి కార్యకలాపాలు. లాభాలు లేకుండా నష్టదాయకంగా ఉంటున్నాయి.

7. **ప్రాజెక్టు ప్రణాళిక:** చిన్న తరహా పరిశ్రమలు ఎదుర్కొంటున్న మరొక ముఖ్యమైన సమస్య ప్రాజెక్టు ప్రణాళిక సరిగా లేకపోవటం. ఈ ఉత్పత్తిదారులు లాభాల అధ్యయనానికి అంతగా ప్రాధాన్యతను ఇవ్వరు. వీరు వాళ్ళ సంస్థలను స్థాపించుకునే ముందు అందుబాటులో ఉండే అవస్థాపనా సౌకర్యాల గురించి కానీ ముడి పదార్థాలు. ఆధారాల గురించి కానీ, డిమాండు అంశాన్ని గురించి కానీ, మార్కెట్ సమస్యలను అధ్యయనం చేయడం. గురించి కానీ పట్టించుకోరు. ఫలితంగా ప్రాజెక్టు ప్రణాళికా రచన, దాని నిర్వహణ అమలు లోపభూయిష్టంగా ఉంటుంది.

8. **నైపుణ్యంగల మానవ వనరులు:** వెనుకబడిన ప్రాంతాలలో స్థాపించబడిన ఒక చిన్న తరహా పరిశ్రమ నైపుణ్యం లేని శ్రామికులను పొందడంలో సమస్యలను ఎదుర్కోదు కానీ నైపుణ్యంగల శ్రామికులు అక్కడ అందుబాటులో ఉండరు. దీనికి మొదటి కారణం నైపుణ్యం గల శ్రామికులు ఈ ప్రాంతాలలో పని చేయడానికి సుముఖత చూపరు. రెండవ కారణం, నైపుణ్యం గల శ్రామికులకు వేతనాలు చెల్లించే స్థితిలోను, వారు డిమాండు చేసే సదుపాయాలను కలగజేసే స్థితిలోను చిన్న తరహా పరిశ్రమలు ఉండవు.

9. **నిర్వహణ సామర్థ్యం:** వ్యవస్థాపకుల వైపు నుంచి నిర్వహణ సామర్థ్యం లేకపోవడం వల్ల చాలా చిన్న తరహా పరిశ్రమలు పారిశ్రామిక రుగ్మతకు దారి తీస్తున్నాయి. ఒక వ్యవస్థాపకుడి నిర్వహణ సామర్థ్యాలను అభివృద్ధి చేసుకోవడానికి అవసరమైన శిక్షణ, కౌన్సిలింగ్లు తీసుకోకపోవడం వ్యవస్థాపకులకు మరొక సమస్యగా ఉంటోంది.

చిన్న తరహా పరిశ్రమలు నిధులు, కన్సల్టెన్సీ సేవల కోసం వ్యవస్థాపరమైన ఏజెన్సీలపైన అతిగా ఆధారపడటం, పరపతి సామర్థ్యం లేకపోవడం, విద్య, శిక్షణ, తక్కువ లాభదాయకత, మార్కెటింగ్ కొరకు ఇతరులపై ఆధారపడటం. వంటి అనేక సమస్యలను ఎదుర్కొంటున్నాయి.

అధ్యాయం **7**

# తృతీయ రంగం

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. తృతీయ రంగం**

జ. తృతీయ రంగాన్ని సేవారంగం అని కూడా అంటారు. ఉదా? విద్య, వైద్య, రవాణా, సమాచారం, బ్యాంకింగ్, భీమా మొదలైనవి. వ్యవసాయ, పారిశ్రామిక రంగాలకు తృతీయ రంగం సహాయాన్ని అందిస్తుంది.

**2. అవస్థాపన**

జ. శక్తి, రవాణా, గిడ్డంగి, మార్కెటింగ్ సౌకర్యాలు, సమాచారం, బాంకింగ్, ఇన్సూరెన్సు మొదలైన వాటిని అవస్థాపనా సౌకర్యాలు అంటారు. ప్రాథమిక ద్వితీయ రంగాల అభివృద్ధి అవస్థాపన సౌకర్యాల లభ్యత మీద ఆధారపడి ఉంటుంది.

**3. శిలాజ ఇంధనాలు**

జ. జంతువులు, వృక్షాల అవశేషాలు రూపాంతరం పొందే శిలాజం నుంచి వచ్చే ఇంధనాలు శిలాజ ఇంధనాలు. వీటిని మూడు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి: 1.బొగ్గు 2.క్రూడ్ ఆయిల్ 3.సహజ వాయువు

4. **భారత్ నెట్:** దేశంలోని 2.5 లక్షల గ్రామాలకు ఆప్టికల్ ఫైబర్, రేడియో, శాటిలైట్ సేవల ద్వారా బహుళ అంతర్జాల (బ్రాడ్బాంబ్) సేవలను అందుబాటులోకి తేవడానికి భారత్ నెట్ అనే కార్యక్రమం క్రింద డిజిటల్ ఇండియా ప్రచారంలో భాగంగా బహుళ అంతర్జాల వ్యవస్థలను నిర్మిస్తున్నది.

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. మనదేశంలో తృతీయ రంగం వృద్ధిని వివరించండి.**

జ. ఈ రంగాన్ని సేవా రంగం అనికూడా పిలుస్తారు. రవాణా, బ్యాంకింగ్, భీమా మొదలీన వంటి వాటిని సేవా రంగం అంటారు. నిర్ణీత కాలంలో వస్తు, సేవల ఉత్పత్తిలో వచ్చే పెరుగుదలను వృద్ధి అంటారు. పారిశ్రామిక మరియు వ్యవసాయ రంగాల అభ్వివృద్ధి సేవా రంగంపై ఆధారపడి వుంటుంది. మన దేశ తృతీయ రంగంలో వచ్చిన పెరుగుదలను గూర్చి ఈ క్రింద వివరించడం జరిగింది.

1. స్థూల ఉత్పత్తి విలువ వృద్ధికి సేవల రంగమే 58 శాతం సమకూర్చుతున్నది.
2. స్థిరమైన ధరలలో 2017–18 నుండి 2019–20 వరకు భారతదేశంలో సేవల రంగం సగటున ప్రతి సంవత్సరం 7 శాతం వృద్ధిని నమోదు చేసింది.
3. 2017–18 లో వ్యాపారం, హెూటళ్లు, రవాణా, సమాచారం, ప్రసార సేవలు 7.8 శాతం వృద్ధిని నమోదు చేశాయి.
4. అదే కాలంలో ద్రవ్య సేవలు, రియల్ ఎస్టేట్, వృత్తిపర సేవల వృద్ధి రేటు 6.4 శాతం వరకు పెరిగింది.
5. ప్రభుత్వ సేవలు, రక్షణ మరియు ఇతర సేవలు. 2017–18 లో 11.9 శాతం వృద్ధిని నమోదు చేశాయి.

**2. జాతీయ అవస్థాపన పెట్టుబడి ప్రవాహ కార్యక్రమం 2020–2025 అనగా ఏమిటి. (National Infrastructure Pipeline).**

జ. ఆర్థిక వృద్ధికి అవస్థాపన సౌకర్యాలలో పెట్టుబడి తప్పనిసరి. భారతదేశం 2020–25 సంవత్సరం నాటికి 5 ట్రిలియన్ డాలర్ల స్థూల దేశీయోత్పత్తిని కలిగి ఉండాలంటే పెట్టుబడిని అవస్థాపనా రంగంలో చేయాలి. ప్రతి సంవత్సరం అవస్థాపన సౌకర్యాలలో పెట్టుబడిని పెంచి ఆర్థికాభివృద్ధి అడ్డంకులను తొలగించుకోవాలి. అందుకోసం జాతీయ అవస్థాపన పెట్టుబడి ప్రవాహ కార్యక్రమం (NIP) ను భారత ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

**ఈ కార్యక్రమం లక్ష్యాలు:**

1. ప్రతి సంవత్సరం అవస్థాపన సౌకర్యాలలో ప్రణాళిక బద్ధ పెట్టుబడిని పెంచడం.
2. కనీస అవస్థాపన సౌకర్యాలను అభివృద్ధి చేయడం.
3. ఉద్యోగ అవకాశాలను సృష్టించడం.
4. ఆకర్షణీయ పథకాల ద్వారా పెట్టుబడిని ఆకర్షించడం.

**3. జీవిత బీమా సంస్థ (Life Insurance Corporation of India - LIC) ప్రధాన లక్ష్యాలేవీ?**

జ. జీవిత బీమా సంస్థ ధ్యేయం ప్రజలకు ఆర్థిక భద్రతతో కూడిన పొదుపును ప్రోత్సహించడం. జీవిత బీమా సంస్థ లక్ష్యం, ఇతర పొదుపు పథకాల కంటే లాభదాయకంగా ఉండడం. ఈ లక్ష్యంతో పాటుగా ఆర్థికాభివృద్ధికి అవసరమైన ఆర్థిక వనరులను సమకూర్చడం. జీవిత బీమా సంస్థను 1956 లో స్థాపించడం జరిగింది.

**జీవిత బీమా సంస్థ ముఖ్య లక్ష్యాలు:**

1. జీవిత బీమా సదుపాయాన్ని గ్రామీణ ప్రజలకు, సాంఘికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు అందుబాటులో ఉండే విధంగా వాయిదా చెల్లింపులను (%జూతీవవఎఅబఎ%) నిర్ణయించడం.
2. బీమాతో కూడిన పొదుపును గరిష్టం చేయడం.
3. బీమా పాలసీదార్లకు భద్రత, గరిష్ట బోనస్లను అందించడం.
4. ఆర్థికాభివృద్ధి, సామాజిక ప్రయోజనం చేకూర్చే విధంగా బీమా చేసిన వ్యక్తుల పొదుపు మొత్తాలను చేయడం.
5. పెట్టుబడి చేసిన వారి ద్రవ్యాన్ని పూర్తిగా వినియోగిస్తూ ఆర్థిక వ్యవస్థ పురోగతికి తోడ్పడటం.

అధ్యాయం **8**

# విదేశీ రంగం

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. విదేశీ ప్రత్యక్ష్య పెట్టుబడి (FDI)**

జ. ఇది దీర్ఘకాలికంగా వివిధ దేశాల మధ్య బదిలీ అవుతుంది. విదేశస్థులు, వివిధ దేశాల్లోని సంస్థలలో యాజమాన్యపు నియంత్రణ కోసం లేదా ఉత్పత్తిలో భాగస్వాములుగా చేరడానికి చేసే పెట్టుబడిని విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి అంటారు.

**2. విదేశీ వర్తక సంతులనం**

జ. ఒక నిర్ణీత కాలంలో ఒక దేశం ఎగుమతులు మరియు దిగుమతుల విలువల మధ్య గల నికర తేడాను విదేశీ వర్తక సంతులనం అంటారు.

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. భారతదేశ ఆర్థికపై అంతర్జాతీయ వర్తక పాత్రను అంచనా వేయండి.**

జ. రెండు లేదా అంతకంటే ఏక్కువ దేశాల మధ్య జరిగే వ్యాపారాన్ని లేదా దేశ సరిహద్దులు దాటి జరిగే వ్యాపారాన్ని అంతర్జాతీయ వ్యాపారం అంటారు. ఆర్థికాభివృద్ధి ప్రక్రియలో అంతర్జాతీయ వర్తకపు పాత్ర గణనీయంగా ఉంటుంది.

**ఆర్థికాభివృద్ధిలో అంతర్జాతీయ వర్తకం పాత్రను :**

1. తులనాత్మక వ్యయ ప్రయోజనం అనగా తక్కువ వ్యయంతో వస్తువులను ఉత్పత్తి చేయడానికి తోడ్పడుతుంది.
2. వ్యవసాయ మార్కెట్ల విస్తరణకు అంతర్జాతీయ వర్తకం ఉపకరిస్తుంది.
3. విదేశీ పెట్టుబడి మరియు విదేశీ మూలధనాన్ని ఆకర్షించవచ్చు.
4. ఒక దేశంలో స్థానికంగా ఉండే ఏకస్వామ్యాల నిరోధనకు అంతర్జాతీయ వర్తకం తోడ్పడుతుంది.
5. ఉద్యోగ అవకాశాలను సృష్టిచవచ్చు.
6. మార్కెట్ల విస్తరణకు అంతర్జాతీయ వర్తకం ఉపకరిస్తుంది.

**2. విదేశీ వ్యాపార చెల్లింపుల శేషం విదేశీ వర్తక సంతులనంను విభేదించండి.**

జ.

| వ్యాపార చెల్లింపుల శేషం/సంతులనం (BoP) | వర్తక సంతులనం (BoT) |
|---|---|
| 1. విస్తృత మరియు సమగ్రమైన భావన | 1. సంకుచిత భావన |
| 2. దృశ్య, అదృశ్య అంశాలు, మూలధన బదిలీలు చేరి ఉంటాయి. | 2. దృశ్య అంశాలు మాత్రమే ఉంటాయి. |
| 3. ఇది తనకు తానే స్వయంగా) సంతులనం చేసుకుంటుంది. | 3. ఇది అనుకూల, ప్రతికూల రూపంలో ఉండవచ్చు. |
| 4. చెల్లింపుల శేషం = వర్తమాన ఖాతా ం మూలధన ఖాతా ం లేదా – సమతౌల్యం చేసే అంశం దోషాలు తొలగింపులు) | 4. వర్తక సంతులనం = ఎగుమతుల ద్వారా నికర సంపాదనలు – దిగుమతులకై నికర చెల్లింపులు |

అధ్యాయం **9**

# పర్యావరణ అర్థశాస్త్రం

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. ఆవరణ వ్యవస్థ**

జ. మన చుట్టూ పర్యావరణం ఉంది. పర్యావరణంలో ఆవరణ వ్యవస్థలు (eco-systems) ఉంటాయి. ఆవరణ వ్యవస్థను వివిధ రూపాలలో నిర్వచించారు. ఈ నిర్వచనాలకు మూడు సాధారణ లక్షణాలు ఉన్నాయి. అవి:

1. జీవ అంశాలు 2. నిర్జీవ అంశాలు 3. ఈ రెండింటి పరస్పర ప్రభావాలు.

**2. జల కాలుష్యం**

జ. నీటి స్వభావాన్ని మార్చి ఉపయోగానికి పనికి రాకుండా ప్రమాదకరమైన రీతిలో నీటిని తయారు చేయడం. ప్రాణి కోటికి ప్రమాదకరమైన అదనపు పదార్థాలు నీటిలో కలవడమే (addition of excess materials) జల కాలుష్యంగా నిర్వచించవచ్చు. ఇది జీవ రాశులకు (wing organisms) తీవ్ర హాని కలిగిస్తుంది.

**3. సుస్థిర అభివృద్ధి**

జ. వర్తమానంలో అవసరాలను తీర్చుకొంటూ భావి తరాల అవసరాలు తీర్చుకోవడంలో రాజీ లేని అభివృద్ధిని సుస్థిర అభివృద్ధి అంటారు. ఈ పదం సాధారణ ఉపయోగంలోకి Brundtland నివేదిక ద్వారా 1987 లో క్రమంగా వచ్చింది.

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1 సుస్థిర అభివృద్ధి అంటే ఏమిటి?**

జ. పర్యావరణ విధ్వంసం (destruction) లేకుండా జరిగే ఆర్థికాభివృద్ధిని సుస్థిర అభివృద్ధి (sustainable development) అంటారు. ఈ వర్తమానంలో అవసరాలను తీర్చుకొంటూ భావి తరాల అవసరాలు తీర్చుకోవడంలో రాజీ లేని అభివృద్ధిని సుస్థిర అభివృద్ధి అంటారు.. ఈ పదం సాధారణ ఉపయోగంలోకి Brundtland నివేదిక ద్వారా 1987 లో క్రమంగా వచ్చింది.

**సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు:**

1. సుస్థిర అభివృద్ధి అన్ని వర్గాల ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించే ఉద్దేశంలో ఉంటుంది. విద్య, ఆరోగ్య, ప్రజా జీవనంలో భాగస్వామ్యం, స్వచ్ఛమైన పర్యావరణం, సమ న్యాయం పెంపొందించడం.

2. ప్రస్తుత మరియు భావి తరాల జీవన ప్రమాణాలను పెంపొందించడం.
3. ఆర్థికాభివృద్ధి పర్యావరణ క్షీణతకు దారి తీస్తూ, నాణ్యమైన జీవన విధానానికి హాని కలిగించే రీతిలో ఉండకుండా చేయడం.
4. జీవ వివిధ్యాన్ని కాపాడడం.
5. కాలుష్య నివారణ జరపడం.

**2. పర్యవారణాన్నిఎందుకు సంరక్షించాలి?**

జ. పర్యావరణం ఒక పొర (cover) రూపంలో లేదా అంతర్గత వలయాకార రూప లేదా ఆవరణం (sphere) రూపంలో ఉంటుంది. వాస్తవానికి జలావరణం (hydrosphere), వాతావరణం (atmosphere), జీవావరణం (biosphere) రూపాలలో మూడు పొరలు పర్యావరణంలో ఉంటాయి. ఈ మూడు పొరలు పర్యావరణ సమతుల్యాన్ని నిర్వహిస్తాయి. మానవులు, జంతువులు, చిన్న చిన్న ప్రాణులు, మొక్కలు, చెట్లు, పక్షులు, మత్స్య సంపద మనుగడ సాగించి పర్యావరణాన్ని ఉమ్మడిగా ఉపయోగించుకొంటాయి.

జనాభా, భూతాపం (global warming), మానవ నిర్మిత సంస్థలు (man made institutions), తలసరి వినియోగం, ఆర్థిక వస్తువులు (economic goods) ఏర్పడే కాలుష్యం ప్రధానంగా పర్యావరణ నాణ్యతను క్షీణింప చేస్తాయి.

**పర్యావరణ పరిరక్షణ ఆశ్యకతను క్రింది విధంగా వివరించవచ్చు:**

1. వ్యవసాయాభివృద్ధి, ఆహార భద్రతలు పర్యావరణంపై ఆధారపడి ఉంటాయి. మంచి వర్షపాతం, అనుకూల వాతావరణం, భూసారం నాణ్యమైన విత్తనాలు పర్యావరణం ద్వారా అందజేయబడతాయి. అయితే, రసాయనిక ఎరువులు, క్రిమి సంహారక మందులు అధికంగా వినియోగించడం వల్ల పర్యావరణపు సమతుల్యత విచ్ఛిత్తి చెంది దీర్ఘ కాలంలో భూమి యొక్క సహజ భూసారం క్షీణిస్తుంది.
2. అడవులు, వృక్ష సంపద సకాలంలో వర్షాలకు తోడ్పడి వాతావరణ సమతుల్యతను కాపాడతాయి. అడవులు,భూగర్భ జలాల స్థాయిని అనుకూలంగా ఉంచడానికి నీటిని భూమిలో నిలువ చేస్తాయి. అందువల్ల క్షీణిస్తున్న అటవీ సంపదను అధికంగా మొక్కలు నాటడం ద్వారా పెంపొందించుకోవాలి.
3. పర్యావరణ సమతుల్యతను సాధించడం ద్వారా దీర్ఘ కాలంలో ఒక దేశం పేదరికాన్ని నిర్మూలించుకోగలుగుతుంది.
4. పర్యావరణ పరిరక్షణ ఒక దేశ ప్రజల సంపదను, ఆరోగ్య జీవనాన్ని పెంపొందించడం ద్వారా సామాజిక అభివృద్ధికి దోహదపడుతుంది.
5. పర్యావరణ పరిరక్షణ మానవుల సుఖ సంతోషాలను పెంపొందిస్తుంది. పర్యావరణ అసమతుల్యత, వరదలు, భూకంపాలు, కరువులు, తుఫానులు వంటి సమస్యలు సమాజాన్ని, ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేస్తాయి..
6. సహజ వనరులను ప్రస్తుతం ఎక్కువగా దుర్వినియోగం చేస్తే, భావి తరాల సంక్షేమం దెబ్బతింటుంది.
7. పర్యావరణ పరిరక్షణ కాలుష్య రహిత జీవితాన్ని అందచేస్తుంది. కాలుష్య రహిత పరిస్థితులలో మానవాళి ఆరోగ్యకరమైన సుఖ సంతోషాలు మెరుగు పడతాయి.

**3. కాలుష్యం రకాలను చర్చించండి.**

జ. వాతావరణ కాలుష్యం కొన్ని పదార్థాల ద్వారా ఏర్పడుతుంది. గ్యాస్, కొన్ని ద్రవ పదార్థాలు, ఘన పదార్థాలు, ఉష్ణోగ్రత, ధ్వని, రేడియేషన్ మొదలైవి పర్యావరణాన్ని కలుషితం చేస్తాయి. కాలుష్యం వలన జంతువులు, మానవులు, వృక్ష సంపద, ఇతర సామాజిక ఆస్తులకు నష్టం కలుగుతుంది. కాలుష్యం ప్రధానంగా వాయు కాలుష్యం, జల కాలుష్యం, ధ్వని కాలుష్యం అనే మూడు రూపాలలో ఉంటుంది.

1. **వాయు కాలుష్యం (Alr Pollution):** వాయు కాలుష్యానికి కారణాలు 1. వ్యవసాయ కార్యకలాపాలు 2. పదార్థాల దహనం (combustion) 3. యంత్రాల సహాయంతో జరిగే ఉత్పత్తి ప్రక్రియలు (manufacturing processes) 4. ద్రావకం ఉపయోగిత (solvent usage) 5. న్యూక్లియర్ (ధార్మిక శక్తి కార్యక్రమాల నిర్వహణ (nuclear energy programmes).

   మానవులు, జంతువులు, పక్షులు మొదలైన జీవ రాశి శ్వాస వ్యవస్థపై వాయు కాలుష్యం తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. క్షయ, ఆస్తమా వంటి వ్యాధులను వాయు కాలుష్యం కల్పిస్తుంది. భూమి మీది ఉష్ణోగ్రతలు ఎక్కువగా పెరిగి ధ్రువ ప్రాంతాల (polar regions) లోని మంచుగడ్డలు కరిగిపోయే ప్రమాదం ఉంది. అన్ని జీవుల మనుగడ ప్రశ్నార్థకమవుతుంది. ఆమ్ల వర్షాలు (acid rainis) వాయు కాలుష్యం ద్వారా ఏర్పడి భూమి మీద భవనాలను, చెట్లను, మొక్కలను, అటవీ ప్రాంతాలను నష్ట పరుస్తాయి.

2. **జల కాలుష్యం (Water Pollution):** నీటి స్వభావాన్ని మార్చి ఉపయోగానికి పనికి రాకుండా ప్రమాదకరమైన రీతిలో నీటిని తయారు చేయడం. ప్రాణి కోటికి ప్రమాదకరమైన అదనపు పదార్థాలు నీటిలో కలవడమే (addition of excess materials) జల కాలుష్యంగా నిర్వచించవచ్చు. ఇది జీవ రాశులకు (wing organisms) తీవ్ర హాని కలిగిస్తుంది. జల కాలుష్యం 1.మురుగు వ్యర్థ పదార్థాలు 2. విదేశీ సేంద్రియ రసాయనాలు (exotic organic chemicals) 3. రేడియోధార్మిక వ్యర్థాలు, 4. ప్లాస్టిక్ కాలుష్యం, 5. రసాయనిక ఎరువులు మరియు క్రిమిసంహారక మందులు మొదలైన వాటి ద్వారా జరుగుతుంది.

   నీటి కాలుష్యం అనేక సమస్యలను సృష్టిస్తుంది. ఎన్నో వ్యాధులకు నీటి కాలుష్యమే ప్రధానమైంది. కలరా, టైఫాయిడ్, అతి విరోచనాల వంటి వ్యాధులు నీటి కాలుష్యం ద్వారా వ్యాప్తి చెందుతాయి. నీటి కాలుష్యం భూమికి గల సహజమైన సారవంత స్వభావాన్ని తగ్గించి వ్యవసాయ ఉత్పాదకతను క్షీణింపచేస్తుంది. నీటి కాలుష్యం చేపలను చంపి జల ఆహార నిల్వలను (aquatic food reserves) నశింప చేస్తుంది.

3. **ధ్వని కాలుష్యం (Noise Pollution):** ధ్వని కాలుష్యం శరీర సంబంధమైన (physiological) లేదా మానసిక సంబంధమైన (psychological) హానిని కలగజేస్తుంది. రైల్వేలు, పరిశ్రమలు, నిర్మాణ రంగ కార్యకలాపాలు, ప్రజా సమూహాల కలయికలు, లౌడ్ స్పీకర్లను ఉపయోగించడం వంటి క్రియలు ధ్వనిని వ్యాప్తి చేస్తాయి.

   ధ్వని ఎక్కువగా ఉన్నప్పుడు పర్యావరణంలో అసమతుల్యత ఏర్పడుతుంది. మానవులతోపాటు జంతువులు, పక్షులు కూడా ధ్వని కాలుష్యంతో ప్రభావితమవుతాయి. చెవిటితనం వచ్చే ప్రమాదముంది. ధ్వని కాలుష్యం వల్ల మెదడు, నరాల వ్యవస్థ దెబ్బతిని, చికాకు స్వభావం (imitation) పెరుగుతుంది. మానసికంగా అలసిపోయి వ్యక్తిలోగల ఆలోచనా శక్తి, తగ్గి పోతుంది. శ్రామిక సామర్థ్యం క్షీణిస్తుంది.

అధ్యాయం **10**

# తెలంగాణ ఆర్థిక వ్యవస్థ

## అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు (2 మార్కులు)

**1. రైతు బంధు**

జ. రుణభారం నుంచి విముక్తి కల్పించేందుకు వీలుగా ఒక పెట్టుబడి రూపంలో సాలీన ప్రతి ఎకరానికి రూ. 10,000 చొప్పున ఆర్థిక సహకారాన్ని అందించి రైతుల సాధికారితను పెంచడానికి ఉద్దేశించినా పథకమే రైతు బంధు. మే 10 వ తేదీ,2018 న ఈ పథకం తెలంగాణ ప్రభుత్వం చే ప్రారంభించబడినది.

**2. TS i Pass**

జ. తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక ప్రాజెక్టు అనుమతి, స్వయం దృవీకరణ విధాన చట్టం. దీనిని 2014 లో రూపొందిచడం జరిగింది. ఇది స్వయం ధృవీకరణకు అనుమతులను ఇచ్చే విధానాన్నితెలుపుతుంది. ఇది పెట్టుబడిదారులు దరఖాస్తులను వేగంగా పరిశీలించి సత్వరం అనుమతులను ఇచ్చే ఏకగవాక్ష పథకం.

**3. ఇమేజ్ టవర్**

జ. ఆధునాతన అవస్థాపనా సౌకర్యాల కల్పన ద్వారా యానిమేషన్, గేమింగ్, VFX సేవల కల్పనకు IMAGE టవర్ను నెలకొల్పుటకు తెలంగాణ ప్రభుత్వం సంకల్పించింది. దీనిని రుద్రారం గ్రామం, రంగారెడ్డి జిల్లాలో 10 ఎకరాల స్థలంలో ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం (PPP) లో స్థాపించ తల పెట్టింది.

**4. ఆరోగ్య లక్ష్మి**

జ. గర్భిణీ స్త్రీలు, పిల్లలకు పాలిచ్చే తల్లులలో పోష్టిక, పోషక విలువలు పెంచుట కొరకు ఈ పథకాన్ని రూపొందించారు. తెలంగాణ ప్రభుత్వం ఈ పథకాన్ని అంగన్వాడి కేంద్రాల ద్వారా పేదరికపు రేఖకు దిగువన ఉన్న గర్భిణీ స్త్రీలు, 6 సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలకు ప్రతిరోజు పోషకాహాన్ని అందిస్తుంది. ఈ పథకాన్ని జనవరి 1, 2015 న ప్రారంభించారు.

**5. కళ్యాణ లక్ష్మి**

జ. అక్టోబర్, 2, 2014న ఈ పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. తెలంగాణకు చెందిన SC,ST అన్నీ బలహీన, మైనారిటీ వర్గపు 18 సంవత్సరాల వయస్సు పై బడిన బాలిక వివాహ ఖర్చుల కొరకు వధువు కుటుంబానికి రూ. 100,116/- ప్రభుత్వం ఇస్తుంది.

**6. మిషన్ కాకతీయ**

జ. ఇది చెరువులకు గత వైభవాన్ని తీసుకొని రావడానికి ఉద్దేశించిన ప్రధాన పథకం. గత పాలనలో నిర్లక్ష్యానికి గురయిన చిన్న నీటి పారుదల సౌకర్యాన్ని ప్రజల సహకారంతో నీటి సమృద్ధతను సాధించడం ఈ పథకం ముఖ్య ఆశయం.

**7. కంటి వెలుగు**

జ. సామాన్యంగా ప్రజలు ప్రత్యేకించి మహిళలు, వృద్ధులు కంటి సమస్యలను వాయిదా వేయడం లేదా ఆ సమస్యలను కొనసాగిస్తూనే జీవనాన్ని గడుపుతుంటారు. ఈ సమస్య నివారణ కోసమే తెలంగాణ ప్రభుత్వం కంటి వెలుగు పథకాన్ని రూపొందించి అమలుపరుస్తున్నది.

**8. మిషన్ భగీరథ**

జ. కృష్ణా, గోదావరి నదుల నీటి సహాయంతో శుద్ధిచేసిన తాగు నీరును పైపులైను ద్వారా రాష్ట్ర ప్రజలకు అందుబాటులోకి తేవడం ఈ పథకం ముఖ్య ఆశయం. ఆగష్టు 7, 2016 మెదక్ జిల్లా, గజ్వేల్ మండలం, కోమటిబండ గ్రామంలో ఈ పథకాన్ని ప్రారంభించారు.

**9. రైతు భీమా**

జ. 2018, ఆగష్టు 15న తెలంగాణ ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించింది. రోగగ్రస్తుడైన రైతు మరణిస్తే, అతని కుటుంబ సభ్యులు లేదా అతనిపై ఆధారపడిన వారికి ఆర్థికపరమైన భద్రతను కల్పించడం. ఈ పథకం ప్రధాన ఉద్దేశం. ఈ పథకం కింద ప్రతిరైతుకు రూపాయలు 5 లక్షల బీమా కవరేజి ఉంటుంది.

**10. ఆసరా పెన్షన్ పథకం**

జ. పేదవారు గౌరవంగా జీవనాన్ని గడపడానికి వీలుగా తెలంగాణ ప్రభుత్వం 'ఆసరా పెన్షన్'ల పథకాన్ని ప్రవేశపెట్టింది. నవంబర్ 8, 2014 న ఈ పథకాన్ని పూర్వ మహబూబ్ నగర్ జిల్లాలోని, కొత్తూరులో పథకాన్ని ప్రారంభించారు. వృద్ధులు, వితంతువులు, నేత పనివారు, గీత కార్మికులు, ఎయిడ్స్ రోగులు మొదలైన వారికి తెలంగాణ ప్రభుత్వం నెలవారీ పెన్షన్ను రూ. 2,000 అందిస్తున్నది.

## స్వల్ప సమాధాన ప్రశ్నలు (5 మార్కులు)

**1. రాష్ట్రంలో విద్య తీరుతెన్నులను క్లుప్తంగా వ్యాఖ్యానించండి.**

జ. దేశంలో మానవ వనరులు, ఆర్థికాభివృద్ధి బలోపేతం కావడానికి విద్యను ప్రధాన సాధనంగా భావించాలి. భారత రాజ్యాంగంలోని 45వ ప్రకారం 6 నుంచి 14 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలబాలికలకు ఉచిత, నిర్బంధ విద్యను అందించడం. రాష్ట్రాల బాధ్యత. 1993 లో 86వ రాజ్యాంగ సవరణ ప్రకారం విద్యా హక్కు (Right to Education) ను ప్రాథమిక హక్కుగా పేర్కొన్నది. ఈ దిశగా ప్రస్తుతం అమలులో ఉన్న విద్యా విధానంతోబాటు, తెలంగాణ ప్రభుత్వం పలు విద్యా పథకాలను అమలుపరుస్తున్నది.

**రాష్ట్రంలో విద్యా రంగం స్థితి:**

**(a) నమోదు (Enrollment) :** 2017-18 సంవత్సరంలో అన్ని పాఠశాలలు కలిపి 58.71 లక్షల విద్యార్థులు నమోదు చేసుకొన్నారు.

**(b) స్థూల నమోదు నిష్పత్తి (Gross Enrollment Ratio - GER):** స్థూల నమోదు నిష్పత్తి (GER) విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, పాఠశాలలో విద్యార్థుల నమోదు సంఖ్యను నిర్ణయిస్తుంది. GER 2017-18లో ప్రాథమిక పాఠశాలలో బాలురు 98.76 శాతం,

**(c) విద్యార్థి ఉపాధ్యాయ నిష్పత్తి (Pupil Teacher Ratio PTR):** ఇది ఒక విద్యా సంవత్సరంలో ఎంత మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు ఉంటాడనే విషయాన్ని తెలుపుతుంది. రాష్ట్రం మొత్తానికి 2018-19లో PTR 17.67.

**పాఠశాల విద్య:**

(i) సమగ్ర శిక్షా అభియాన్, సార్వత్రిక ప్రాథమిక విద్యను, సెకండరీ విద్యను అభివృద్ధి చేస్తుంది.

(ii) కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం వీటిని 2004-05 లో రెసిడెన్షియల్ పాఠశాల సౌకర్యం కల్పించే ఉద్దేశంతో నెలకొల్పారు.

(iii) రాష్ట్రంలో 194 ఆదర్శ పాఠశాలలు 2013-14లో స్థాపించబడ్డాయి. వీటిలో ఇంగ్లీషు మీడియంలో విద్యా బోధన జరుగుతుంది.

**ఇంటర్మీడియట్ విద్య:**

రాష్ట్రంలో ఇంటర్మీడియట్ విద్యా విధానాన్ని రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్య బోర్డు నిర్వహిస్తుంది. ప్రస్తుతం రాష్ట్రంలో 2,558 జూనియర్ కళాశాలలు అందులో 404 ప్రభుత్వ కళాశాలలు ఉన్నాయి. ఈ బోర్డు ఉపాధిని కల్పించేందుకు వీలయిన 23 వొకేషనల్ కోర్సులను ఇంటర్మీడియట్ స్థాయిలో ప్రవేశపెట్టింది..

**ఉన్నత విద్య:**

(i) **తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి (TSCHE):** ఇది ఆగష్టు 2014లో అమలులోకి వచ్చింది. ఉన్నత విద్య విషయాలకు సంబంధించి ఇది రాష్ట్ర ప్రభుతానికి సలహాలను ఇస్తుంది.

(ii) కళాశాల విద్య డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో 132 డిగ్రీ ప్రభుత్వ కళాశాలలు ఉన్నాయి. తెలంగాణ ప్రభుత్వం డిగ్రీ స్థాయి విద్యలో CBCS, సెమిస్టర్ పద్ధతిని ప్రవేశపెట్టింది. డిగ్రీ కోర్సులలో ప్రవేశాలను తెలంగాణ ప్రభుత్వం 2016 సంవత్సరం నుంచి DOST ద్వారా కల్పిస్తున్నది.

(iii) సాంకేతిక విద్యా డైరెక్టరేట్ రాష్ట్రంలో పాలిటెక్నిక్, వృత్తి విద్యలను పర్యవేక్షిస్తుంది.

**2. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రాముఖ్యతను చర్చించండి.**

జ. కాళేశ్వరం ప్రాజెక్టు బహుళార్ధక సాధక ప్రాజెక్టు. దీనిని మేడిగడ్డ వద్ద గోదావరి నదిపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి K. చంద్ర శేఖర్ రావు గారు, జూన్ 21 2019 లో నిర్మించడం జరిగింది. ఈ ప్రాజెక్టు ప్రాముఖ్యత ఈ క్రింద చర్చించడం జరిగింది.

1. ఈ ప్రాజెక్టు ద్వారా కాలువలు, లిఫ్ట్ పద్ధతులు, రిజర్వాయర్లు, నీటి పంపిణీ వ్యవస్థలను ఉపయోగించి 13 జిల్లాలకు నీటిని అందించడం జరుగుతుంది.

2. సుమారు 18.5 లక్షల హెక్టార్ల భూమికి సాగు నీటిని అందించడం జరుగుతుంది.
3. దీనితోబాటు స్టేజి–1, స్టేజి–2 సింగూరు, నిజాంసాగర్ ప్రాజెక్టుల స్థిరీకరణ ద్వారా మరో 182,970 ఎకరాలకు నీరును అందించుట. తెలంగాణ ప్రభుత్వ ధ్యేయం.
4. కాళేశ్వరం ప్రాజెక్టు యొక్క మొత్తం అంచనా వ్యయం 80,000 కోట్ల రూపాయలు.
5. కాళేశ్వరం ప్రాజెక్టు అతి పెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు.
5. జంట నగరాలకు 30 TMCలు, నదీ పరీవాహక గ్రామాలకు 10 TMCల తాగు నీరు, పారిశ్రామిక అవసరాలకు 16 TMCల నీరు అందించాలని ప్రభుత్వం ప్రతిపాదించింది.

**3. తెలంగాణాలో SC/ST వర్గాల సంక్షేమ పథకాల గురించి రాయండి.**

జ. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రభుత్వం అనేక SC మరియు ST అభివృద్ధి పథకాలను రూపకల్పన చేసింది. ఈ పథకాల ద్వారా షెడ్యూల్డ్ కులాల మరియు షెడ్యూల్డ్ తెగల జీవన ప్రమాణ స్థాయిని, సంక్షేమాన్ని పర్యవేక్షిస్తుంది. ఈ సంక్షేమ పథకాలను ఈ క్రింద వివరించడ జరిగింది.

**షెడ్యూల్డ్ కులాల సంక్షేమ పథకాలు:**

(a) **SC లకు కల్యాణ లక్ష్మి :** అక్టోబర్, 2, 2014న ఈ పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. తెలంగాణకు చెందిన %బాజ% వర్గపు 18 సంవత్సరాల వయస్సు పై బడిన బాలిక వివాహ ఖర్చుల కొరకు వధువు కుటుంబానికి రూ. 100,116/– ప్రభుత్వం ఇస్తుంది.

(b) **అంబేద్కర్ ఓవర్సీస్ నిధి పథకం:** ఈ పథకం కింద SC వర్గానికి చెందిన విద్యార్థులు విదేశీ విద్యను అభ్యసించడానికి 20 లక్షల రూపాయల స్కాలర్షిప్ ఇవ్వబడుతుంది. ఇందుకు తల్లిదండ్రుల ఆదాయ పరిమితి రూ. 5 లక్షలు. ఈ గ్రాంటు ద్వారా విద్యార్థులు USA, UK, కెనడా, ఆస్ట్రేలియా, సింగపూర్, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, న్యూజిలాండ్ మరియు సౌత్ కొరియా వంటి దేశాల్లో విద్యను అభ్యసించవచ్చు.

(c) **భూమి కొనుగోలు పథకం:** నిరుపేద షెడ్యూల్డ్ కులాల మహిళలకు లబ్ధి చేకూర్చుటకు ఈ పథకాన్ని రూపొందించారు. ఈ పథకం కింద సుమారు 15,044,35 ఎకరాల భూమిని కొనుగోలు చేయగా 5,930 మందికి పంపిణీ చేశారు.

**షెడ్యూల్డ్ తెగల సంక్షేమ పథకాలు:**

1. **ST లకు కల్యాణ లక్ష్మి:** ఈ పథకాన్ని అక్టోబర్ 2, 2014లో ప్రారంభించారు. ఈ పథకం కింద 18 సంవత్సరాలు నిండిన తెలంగాణకు చెందిన ST యువతి కళ్యాణ ఖర్చుల కోసం రూపాయలు 1,00,116/– ఆర్థిక సహాయం ఇవ్వబడుతుంది.
2. **ఆర్థిక మద్దతు పథకాలు:** ఈ పథకం ద్వారా వ్యవసాయ రంగం, ఉద్యానవనం, మత్స్య పరిశ్రమ, చిన్న నీటి పారుదల, పశు సంవర్ధకం, స్వయం ఉపాధి వంటి రంగాలలో నిమగ్నమైన గిరిజనులకు ఆర్థిక సహాయం కల్పిస్తారు.
3. **అడవి హక్కుల చట్టం, 2006:** తమ జీవనోపాధి కొరకు కొన్ని యుగాల నుంచి అడవులపై ఆధారపడి జీవించే గిరిజనుల రక్షణను అడవి హక్కుల చట్టం – 2006 కల్పిస్తుంది. ఈ చట్టం ప్రకారం గిరిజనులకు భూమిని

పంపిణీ చేయడం జరిగింది. పంపిణీ చేయబడ్డ భూమిని సొంత వ్యవసాయానికి ఉపయోగించుకోవచ్చు. ఇతరులకు బదిలీ చేయుటకు వీలు లేదు. వారసత్వ సంపదగా ఉపయోగించుకోవచ్చు.

## దీర్ఘ సమాధాన ప్రశ్నలు (10 మార్కులు)

**1. తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను క్లుప్తంగా వివరించండి.**

జ. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా అవతరించిన నాటి నుంచి పేద ప్రజల జీవన ప్రమాణ స్థాయిలో పెంపుదల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను రూపొందించింది. వీటిని నాలుగు కేటగిరీలుగా విభజించవచ్చు. అవి:

(a) పౌరులందరికీ సంబంధించిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు,

(b) SC, ST వర్గాల అభివృద్ధి, సంక్షేమ పథకాలు,

(c) వెనకబడిన వర్గాల అభివృద్ధి, సంక్షేమ పథకాలు,

(d) మైనారిటీల అభివృద్ధి, సంక్షేమ పథకాలు. వీటిని గురించి కింద వివరించాం.

**(a) పౌరులందరికీ సంబంధించిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు:**

(1) **ఆసరా పెన్షన్ల పథకం:** పేదవారు గౌరవంగా జీవనాన్ని గడపడానికి వీలుగా తెలంగాణ ప్రభుత్వం 'ఆసరా పెన్షన్'ల పథకాన్ని ప్రవేశపెట్టింది. నవంబర్ 8, 2014 న ఈ పథకాన్ని పూర్వ మహబూబ్ నగర్ జిల్లాలోని, కొత్తూరులో పథకాన్ని ప్రారంభించారు. వృద్ధులు, వితంతువులు, నేత పనివారు, గీత కార్మికులు, ఎయిడ్స్ రోగులు మొదలైన వారికి తెలంగాణ ప్రభుత్వం నెలవారీ పెన్షన్ను రూ. 2,000 అందిస్తున్నది.

(2) **ఆరోగ్యలక్ష్మి:** గర్భిణీ స్త్రీలు, పిల్లలకు పాలిచ్చే తల్లులలో పౌష్టిక, పోషక విలువలు పెంచుట కొరకు ఈ పథకాన్ని రూపొందించారు. తెలంగాణ ప్రభుత్వం ఈ పథకాన్ని అంగన్వాడి కేంద్రాల ద్వారా పేదరికపు రేఖకు దిగువన ఉన్న గర్భిణీ స్త్రీలు, 6 సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలకు ప్రతిరోజు పోషకాహాన్ని అందిస్తుంది. ఈ పథకాన్ని జనవరి 1, 2015 న ప్రారంభించారు.

(3) **అమ్మ ఒడి :** రాష్ట్రంలో మాతా, శిశు మరణాలను తగ్గించుట కొరకు ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం ద్వారా గర్భిణీ స్త్రీలకు ప్రసూతికి ముందు, ప్రసూతి తరవాత ఆర్థిక, రవాణా సహకారం కల్పించబడుతుంది. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవించే స్త్రీలకు మూడు వాయిదాలలో రూ. 12,000, శిశు వు జన్మిస్తే మరో రూ. 1000 లు అదనంగా ఇవ్వబడతాయి. ఈ పథకం కింద గర్భిణీ స్త్రీలు 102 సర్వీసు సేవల ద్వారా ఉచితంగా ఎన్నిసార్లైనా ఆసుపత్రిని సందర్శించవచ్చు.

(4) **మిషన్ భగీరథ:** కృష్ణా, గోదావరి నదుల నీటి సహాయంతో శుద్ధిచేసిన తాగు నీరును పైపులైను ద్వారా రాష్ట్ర ప్రజలకు అందుబాటులోకి తేవడం ఈ పథకం ముఖ్య ఆశయం. ఆగష్టు 7, 2016 మెదక్ జిల్లా, గజ్వేల్ మండలం, కోమటిబండ గ్రామంలో ఈ పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం ద్వారా గ్రామ ప్రాంతాల ప్రజలకు ప్రతిరోజు తలసరి 100 లీటర్లు, మున్సిపాలటీ వాసులకు 135 లీటర్లు, మున్సిపల్ కార్పోరేషన్ వాసులకు 150 లీటర్లు కల్పించాలనేది లక్ష్యం.

(5) **పేదవారికి గృహాలు :** గౌరవప్రద జీవనానికి నాణ్యతతో కూడిన గృహాన్ని పేదవారికి కల్పించడం. ఈ పథకం ఉద్దేశం. ఈ పథకం ద్వారా హైదరాబాద్, ఇతర పట్టణ ప్రాంతాలలో రెండంతస్తుల మూడంతస్తుల

భవనాలలో రెండు పడకల గదుల (2 BHK) ఫ్లాట్లు, గ్రామీణ ప్రాంతాలలో స్వతంత్ర గృహాలు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

(6) **బియ్యం పంపిణీ :** ఈ పథకాన్ని జనవరి, 1, 2015న ప్రారంభించారు. కుటుంబ సభ్యుల సంఖ్యతో సంబంధం లేకుండా ఒక రూపాయికి కిలోగ్రాము చొప్పున 6 కిలోల బియ్యాన్ని చౌక ధరల దుకాణాల ద్వారా దారిద్ర్య రేఖకు దిగువను ఉండే కుటుంబాలకు సప్లయ్ చేస్తుంది. పాఠశాలలకు, హాస్టల్లకు సన్న బియ్యాన్ని ప్రభుత్వం సరఫరా చేస్తున్నది.

(7) **కల్యాణ లక్ష్మి :** అక్టోబర్, 2, 2014న ఈ పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. తెలంగాణకు చెందిన SC, ST అన్నీ బలహీన, మైనారిటీ వర్గపు 18 సంవత్సరాల వయస్సు పై బడిన బాలిక వివాహ ఖర్చుల కొరకు వధువు కుటుంబానికి రూ. 100,116/- ప్రభుత్వం ఇస్తుంది.